



బహిరంగ సభలో మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం

- ప్రజాసంఘాలతో కలిసి అంగన్వాడీల జైలు బరో - నేతలను అరెస్టు చేసిన పోలీసులు - జిఒ 2ను రద్దు చేయాలి
- నిరంకుశం తగదు - రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

అంగన్వాడీల వేతనాలు పెంపుతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేపడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సమ్మెను భగ్నం చేసే విధంగా తీసుకొచ్చిన జిఒ నెంబర్ 2ను రద్దు చేయాలని కోరుతూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం జైలు బరో కార్యక్రమాన్ని నిర్వహించారు. సమ్మె శిబిరం నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వచ్చిన అంగన్వాడీలకు పలు ప్రజాసంఘాలు మద్దతు తెలిపి కలెక్టరేట్ ముట్టడించారు. జిఒనంబర్ రెండును రద్దు చేయాలని కోరుతూ అంగన్వాడీలు గేట్లు ఎక్కి నిరసన తెలియజేస్తుండగా పోలీసులు వారిని నిలువరించారు. ఈ సందర్భంగా పోలీసులకు ప్రజాసంఘాల నాయకులు మధ్యతోపులాట చోటుచేసుకుంది. పోలీసులు అంగన్వాడీలను చదరగొట్టి ప్రజా సంఘాల నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో ప్రజాసంఘాల నాయకులు కె.ప్రభాకర్ రెడ్డి, పి నిర్మల, రాధాకృష్ణ, అంజిబాబు, జి.రామకృష్ణ, కెవి.నారాయణ, రాముడు, మనోహర్ మాణిక్యం, మునెప్ప, అలివేలమ్మ లతోపాటు పలువురు ఉన్నారు. అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరి అవలంభిస్తుందని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. ఈ ప్రభుత్వానికి నూకలు దగ్గర పడ్డాయన్నారు. వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పక ప్రజలు చెప్తారని ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జైల్ భరోలో పాల్గొన్నారు. ఎపి రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా తదితర ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి. ప్రభాకర్ రెడ్డితో పాటు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు, ఎపి అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు నిర్మల, ఎఐటియుసి, రాష్ట్ర నాయకులు మనోహర్ మాణిక్యం, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేలమ్మలు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం జిఒ నెంబర్ 2 ప్రయోగించడం దుర్మార్గమైన చర్యని పేర్కొన్నారు. ఎస్మా ప్రయోగాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడిలకు జీతం పెంచలేని వైసిపి ప్రభుత్వం అంగన్వాడీలపై ఉక్కు పాదం మోపిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి జీతాలు పెంచుతామన్న అంగన్వాడీలు వినడం లేదని చెప్పడం ఎంతవరకు నిబద్ధత ఉందని పేర్కొన్నారు. అంగన్వాడీలు రాజకీయ ఉద్దేశం పెట్టుకుని ఈ ప్రభుత్వాన్ని పడగొట్టాలని కుట్ర చేస్తున్నారని సజ్జల వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మొండివైఖరి వీడనాడి అంగన్వాడీలకు వేతనాల పెంపుతో పాటు ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రెండు రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతుసంఘం, సిఐటియు నాయకులు సాయిబాబా, విజయ్, సుధాకరప్ప, గోపాల్, రామకృష్ణ, రాముడు, ఎఐటియుసి నాయకులు వెంకటేష్, రామాంజనేయులు, ఈశ్వర్, పురుషోత్తం, కృష్ణారెడ్డి, ఐఎఫ్‌టివి నాయకులు సురేష్ నాయక్ రమణ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ముట్టడిని ఉద్దేశించి మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి



రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణను అరెస్టు చేస్తున్న పోలీసులు



యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు నిర్మలమ్మను అరెస్టు చేస్తున్న పోలీసులు

అధికారంలోకి వస్తే

ప్రాజెక్టులు పూర్తి

- టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు
- ఆళ్లగడ్డలో 'తెలుగుదేశం పిలుస్తోంది రా.. కదిలిరా..'

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

టిడిపి అధికారంలోకి వస్తే వేదవతి, గుండ్రేవుల, జొలదరాశి, ఆర్‌డిఎస్ కుడికాలువను పూర్తి చేసి రైతులకు అంకితం చేస్తామని టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 'తెలుగుదేశం పిలుస్తోంది రా.. కదలిరా' కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆళ్లగడ్డ పట్టణంలోని బిబిఆర్ పాఠశాల ఎదురుగా ఉన్న మైదానంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడారు. పాణ్యం ఎమ్మెల్యే కలెక్షన్ కింగ్ అని, జగన్నాథ గట్టును దోచుకున్నారని తెలిపారు. బనగానపల్లె ఎమ్మెల్యే వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానం రాసిన రవ్వలకొండను మింగేశారని, నందికొట్కూరు ఎమ్మెల్యే అమాయకుడని, డోన్ ఎమ్మెల్యే పిట్టకథల మంత్రి అని, కమ్మగా మాటలు చెబుతూ సినిమాలో విలన్ నాగభూషణం లాగా దోచుకుంటాడని అన్నారు. 'ఓర్వకల్లులో మండలంలో మల్లిఖార్జున రిజర్వాయర్, తెలుగునాడు ఫీడర్ ఛానల్ పూర్తి చేస్తాం. చెరువులకు నీళ్ల నింపే ప్రాజెక్టు పూర్తి చేస్తాం. సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్‌కి ఈ ప్రభుత్వం కనీసం కరెంట్ బిల్లులు కట్టడం లేదు. దీన్ని చక్కదిద్దుతాం. మిడుతూరు లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేస్తాం. నందికొట్కూరులో పరిశ్రమలలు తెస్తాం. బనగానపల్లిలో పెద్దబొబ్బర్ల ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తాం. కుందూనదిపై చెక్ డ్యాంలు నిర్మిస్తాం. నాపరాయి పరిశ్రమను ఆదుకుంటాం. కర్నూలును ఇండస్ట్రీయల్ హబ్‌గా ఏర్పాటు చేస్తాం. హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు చేస్తాం. హంద్రీనీవా, గాలేరు నగరి పూర్తి చేస్తాం. తుంగభద్ర, హెచ్‌ఎల్‌సి, ఎల్‌ఎల్‌సి కాలువల ఆధునీకరణ చేస్తాం.' అని చంద్రబాబు నాయుడు హామీలు ఇచ్చారు.

'మీ భవిష్యత్తుకు నేను గ్యారెంటీ. సైకో పోతేనే ఇవన్నీ సాధ్యమ'ని చంద్రబాబు నాయుడు తెలిపారు. టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి, మాజీ మంత్రి ఫరూక్, నియోజకవర్గ ఇన్చార్జీలు గౌరు చరిత, గౌరు వెంకటరెడ్డి, బిసి జనార్ధన రెడ్డి, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, డోన్ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి, నాయకులు భూమా బ్రహ్మానంద రెడ్డి, జనసేన నాయకులు మల్లయ్య, చింత సురేష్ బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యుటిఎఫ్ నేతల అక్రమ అరెస్టు

- పలువురు నాయకుల గృహ నిర్బంధం
- అక్రమ నిర్బంధం తగదు : జిల్లా కమిటీ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు విడుదల చేయాలను కోరుతూ మంగళవారం యుటిఎఫ్ చేపట్టిన చలో విజయవాడను అడ్డుకునేందుకు ప్రభుత్వం ఎన్నో ప్రయోగాలు చేశారు. ఇందులో భాగంగా యుటిఎఫ్ జిల్లా నాయకులను కార్యకర్తలను ఎక్కడకక్కడ అక్రమ అరెస్టులు చేసింది. పోలీసులు ముందుగానే యుటిఎఫ్ నాయకులకు నోటీసులు అందజేసి చలో విజయవాడకు వెళ్లకుండా గృహనిర్బంధాన్ని చేపట్టారు. అయనప్పటికీ కొందరు జిల్లా నాయకులు చలో విజయవాడకు వెళ్లారు. అక్కడ వారిని పోలీసులు అరెస్టు చేసి ఉద్యమం చేపట్టకుండా నిర్బంధించారు. రాష్ట్ర ప్రభుత్వ చర్యలను తప్పుపడుతూ అక్రమ అరెస్టులను ఖండిస్తూ ఆ సంఘం జిల్లా కమిటీ మంగళవారం ఓ ప్రకటన ద్వారా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవికుమార్, నవీన్‌పాటి ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇప్పటివరకు ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన ఆర్థిక బకాయిలను చెల్లించకుండా అలసత్వం వహిస్తుందన్నారు. ఎపిజిఎల్ఐ ,పిఎఫ్ , రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటి వాటిని విడుదల చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. విజయవాడలో చేపట్టిన 36 గంటల నిరసన కార్యక్రమాన్ని ప్రభుత్వం అడ్డుకుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చేతనైతే ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విజయవాడలో చేపట్టిన నిరసన తెలిపేందుకు వెళ్లిన సంఘం రాష్ట్రసహాధ్యక్షుడు కె.సురేష్‌కుమార్, జిల్లా నాయకులు నవీన్ పాటి, యెహోషువలను అరెస్టు చేయడాన్ని ఖండించారు. కర్నూలు నగరంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రవికుమార్‌ను పోలీసుల గృహ నిర్బంధం చేశారు.



రవికుమార్‌ను గృహ నిర్బంధం చేసిన పోలీసులు

సకాలంలో పనులు పూర్తి

- అసెంబ్లీ అంచనాల కమిటీ చైర్మన్ కళావతి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

అభివృద్ధి కార్యక్రమాలకు బడ్జెట్ కేటాయించిన తర్వాత వెంటనే కాంట్రాక్టర్లు సకాలంలో పనులు పూర్తి చేయాలని అసెంబ్లీ అంచనాల కమిటీ చైర్మన్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వి.కళావతి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయం తదితర అంశాలపై ఆమె సమీక్ష నిర్వహించారు. కమిటీ చైర్మన్ మాట్లాడుతూ ఆర్థిక అంచనాలకు తగినట్లు పనులు జరుగుతున్నాయని, క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అన్న అంశాలను కమిటీ పరిశీలిస్తుందన్నారు. పంచాయతీరాజ్ శాఖకు రోడ్ల నిర్మాణంలో భాగంగా గ్రామాల పేర్లు, ఉండే విధంగా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్ మార్కింగ్స్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పిజెఎంజెఎస్‌వై రోడ్ల లాగా ఇతర రోడ్లను కూడా ఐదేళ్ల పాటు మెయింటెనెన్స్ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జల్ జీవన్ మిషన్ కింద గ్రామాల్లో పైప్ లైన్ వేసేటపుడు ప్రజల సలహాలు తీసుకొని పనులు చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ని ఆదేశించారు.

గ్రామ పంచాయతీలలో రాత్రింపగళ్లు వీధి దీపాలు వెలుగుతూ ఉంటున్నాయని, అందువల్ల కరెంట్ చార్జీలు ఎక్కువగా వచ్చి పంచాయతీలకు ఖర్చు ఎక్కువ అవుతుందన్నారు. కరెంటు పొదుపు చేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదనరావు, ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ అసిస్టెంట్ సెక్రెటరీ భిక్షం, సెక్షన్ ఆఫీసర్ కాశి రెడ్డి, ఎఎస్ఓ ఉమేష్ చంద్ర, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల సమీక్షలో జిల్లా కలెక్టర్ ఎస్పీలు

విజయవాడలో కేంద్ర ఎన్నికల సంఘం ఉన్నత అధికారులు నిర్వహించిన ఎన్నికల ఏర్పాట్ల సమీక్షలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, ఎస్‌పి కృష్ణ కాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై కేంద్ర ఎన్నికల సంఘం ఉన్నతాధికారులకు నివేదించారు. ఎన్నికల్లో బందోబస్తు నిర్వాహనపై జిల్లా ఎస్‌పి కూడా నివేదించారు.



సమీక్షలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ



'పిల్లల కోసం.. మీకోసం కూడా' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న శంకర్‌శర్మ, జి.పుల్లయ్య

డిప్రెషన్‌ను తగ్గించే పుస్తకాలు చదవాలి

సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ శంకర్‌శర్మ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

డిప్రెషన్‌లో ఉన్న వారికి వ్యక్తిత్వ వికాసాన్ని పుస్తకాలనుచదివిస్తే మంచిదని సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ శంకర్‌శర్మ అన్నారు. రామాయణం మహాభారతం భాగవతం గ్రంథాలను మూలంగా చేసుకొని వ్యక్తిత్వ వికాసంపై పుస్తకాన్ని రచించడం అభినందనీయమన్నారు. కర్నూలు నగరంలోని పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు నిచ్చెనమెట్ల శేషఫణిశర్మ రచించిన 'పిల్లల కోసం.. మీకోసం కూడా' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. డాక్టర్ శంకర శర్మ మాట్లాడుతూ రోజువారి జీవితంలో బాధలలో ఉన్న వారికి, డిప్రెషన్‌లో ఉన్నవారికి ఈ పుస్తకం చదవడం వరం లాంటిదని చెప్పారు. ఈ పుస్తకంలో రామాయణ, మహాభారతం ,భాగవతంతో పాటు వేమన సుమతీ శతకం, అల్లాసాని పెద్దన ,నన్నయ వంటి కవుల రచనలను కూడా స్పృశించారని చెప్పారు. ఒక మనిషిలో నెగిటివ్ ఆలోచనలు ఉంటే ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయి... అదే పాజిటివ్ ఆలోచనలతో ఉంటే దాని ప్రభావం ఎలా ఉంటుంది అనే అంశాలను ఈ పుస్తకంలో విపులంగా చర్చించారని చెప్పారు. నిచ్చెనమెట్ల శేష పని శర్మను పిహెచ్‌డి చేసే దానికి ఒక టాపిక్‌గా కూడా తీసుకోవచ్చని అన్నారు. తాను పాఠశాల విద్య వరకే తెలుగులో చదువుకున్నానని, 1976 లో ఎంబిబిఎస్ లో చేరిన తర్వాత తెలుగుతో అనుబంధం లేకుండా పోయిందన్నారు. ఈ కాలంలో కూడా తమ స్వగ్రామం కరివేనకు చెందిన నిచ్చెన మెట్ల శేషఫణి శర్మ తెలుగుపై అద్భుతమైన పట్టు ఉన్న వ్యక్తులు ఉండటం తమ గ్రామ అదృష్టంగా భావిస్తున్నట్లు వివరించారు. ఈ పుస్తకాన్ని తాను పరిశీలించానని, తన వంతుగా 50 పుస్తకాలను స్పాన్సర్ చేస్తున్నట్లు ప్రకటించారు. రవీంద్రా విద్యాసంస్థల అధినేత జి. పుల్లయ్య ,డాక్టర్ వెంకట కృష్ణ, రామాయణం చలపతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టియు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఎస్‌టియు వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం కర్నూలు సలాంఖాన్ భవన్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని నగర మేయర్ బివై.రామయ్య , ఎస్‌టియు రాష్ట్రప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న, జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఎస్.గోకారి, టికె. జనార్ధన్‌లు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం 75 వసంతాల వజ్రోత్సవాల వేడుకల ముందస్తు కార్యక్రమాల్లో భాగంగా 75 మంది ఉపాధ్యాయులతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయ మన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మొక్కలు నాటడం, మహిళా ఉపాధ్యాయులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు.జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాష్టాంగ నమస్కారంతో క్లాప్ డ్రైవర్ల నిరసన



సాష్టాంగ నమస్కారంలో క్లాప్ డ్రైవర్ల నిరసన

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ క్లాప్ డ్రైవర్లు 24వ రోజు సమ్మెలో పాల్గొని కార్మికులసమస్యలు పరిష్కరించకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని మా సమస్యలు పరిష్కరించండి మహాప్రభో అంటూ సాష్టాంగ నమస్కారం చేస్తూ నిరసన తెలిపారు. ఓల్డ్ సిటీ సిఐటియు నగర అధ్యక్షులు డి. అబ్దుల్ దేశాయి అధ్యక్షతవహించారు. మంగళవారం పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇ.పుల్లారెడ్డి క్లాప్ డ్రైవర్ కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ గత 24 రోజులుగా మున్సిపల్ ఆఫీసు వద్దన్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కార్మికులు పోరాటం చేస్తుంటే వైసిపి ప్రభుత్వం, రెడ్డిఏజెన్సీ, మున్సిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదన్నారు. రెడ్డి ఏజెన్సీ కార్మికులకు గత 6 నుండి 12 నెలలుగా జీతాలు ఇవ్వకుండా కార్మికుల కుటుంబాల కడుపు మాడుస్తుంటే వైసిపి ప్రభుత్వం పట్టించుకోకుండా రెడ్డి ఏజెన్సీ ఇచ్చే కమిషన్లకు ఆశపడి రెడ్డి ఏజెన్సీకి అనుకూలంగా వ్యవహరించడ దుర్మార్గమన్నారు. అధికారులు వెంటనే స్పందించి పెండింగ్ జీతాలు ఇచ్చి, ఇఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలన్నారు. గుర్తింపు కార్డులు, వీక్లీ ఆఫ్ లు అమలు చేయాలన్నారు. అగ్రిమెంట్ ప్రకారం రూ.18,500 జీతం ఇవ్వాలన్నారు.

కర్నూలు కార్పొరేషన్: తమ హక్కుల సాధనకై కర్నూల్ నగరపాలక సంస్థలు ప్రజా ఆరోగ్య విభాగం లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులు చేపట్టిన సమ్మె 7వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా ఎఐటియుసి అనుబంధం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బిక్షటన చేసి నిరసన తెలిపారు. కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమానపకిని సమాన వేతనం ఇవ్వాలని నినాదం చేశారు. ఎఐటియుసి నగర కార్యదర్శి జి .చంద్రశేఖర్, ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పులగం. మద్దిలేటి మాట్లాడారు.

గూడూరులో పొర్లు దండాలతో నిరసన

గూడూరు : గూడూరులో మున్సిపల్ కార్మికుల సమ్మెలో భాగంగా పొర్లు దండాలతో నిరసన తెలిపారు. సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమ్మె 15 రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు శాంతన్న అధ్యక్షతన మున్సిపల్ కార్మికులు మా సమస్య వెంటనే పరిష్కరించాలని పొర్లు దండాలు పెడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి వినూత్నంగా నిరసన తెలిపారు. సిఐటియు డివిజన్ కార్యదర్శి జె.మోహన్ మాట్లాడారు.



గూడూరులో పొర్లు దండాలతో కార్మికుల నిరస

అంగన్‌వాడీలకు మార్కెట్‌యార్డు హమాలీల సంఘీభావం



ప్రదర్శనగా దీక్షా శిబిరానికి వస్తున్న హమాలీలు

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

గత 29 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్ వాడి కార్మికుల సమస్యను పరిష్కరించాలని కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డు నుండి ధర్నా చౌక్ వరకు సిఐటియు మార్కెట్ యార్డ్ హమాలీ సంఘాలు, ఎపివేర్‌హౌస్ హమాలీలు ర్యాలీ నిర్వహించి సమ్మె చేస్తున్న అంగన్ వాడీ కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ యూనియన్ల గౌరవ అధ్యక్షుడు టి.రాముడు, అధ్యక్షుడు ఎం .వెంకటేశ్వర్లు. సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు ఆర్.నరసింహులు. సి హెచ్.సాయిబాబా లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భీసన్న, మల్లికార్జున, బి.రామక్రిష్ణ, నాగరాజు, వెంకటేశ్వర్లు, త్యాగరాజు ,మద్దిలేటి, షేక్ షా, వలి, నాగన్న, చాంద్‌బాషా, మల్లి, నారాయణమ్మ, క్రిష్ణ, నాగన్న పాల్గొన్నారు.

చేతగాని సిఎం రాష్ట్రానికి ఎందుక

పత్తికొండ: రాష్ట్రంలోని అంగన్వాడీ టీచర్లు ఆయాలు సమస్యలు పరిష్కరించని చేతగాని సిఎం రాష్ట్రానికి ఎందుకని సిఐటియు మండల కార్యదర్శి గోపాల్, సిపిఎం మండల కార్యదర్శి రంగారెడ్డి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు కాంతమ్మ మండిపడ్డారు.పత్తికొండలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ చేస్తున్న సమ్మె 29వ రోజు నాలుగు స్తంభాల కూడలి దగ్గర సిఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ పోలీస్ స్టేషన్‌ముందు ధర్నా చేశారు. సిపిఎం మండల కార్యదర్శి రంగారెడ్డి మాట్లాడారు. అంగన్వాడి టీచర్లు ఆయాలు సిఐటియు నాయకులు పోలీస్ స్టేషన్ ముట్టడించి తమను అరెస్టు చేయాలని అడిగిన పోలీసులు చేతులెత్తేశారు. ఈ కార్యక్రమంలో కాశీ విశ్వనాథ్, రమేష్, వినోద్, సిద్దయ్య గౌడు, బ్రహ్మయ్య, పద్మజ, రమాదేవి సుజాత, లక్ష్మి, నీరజ, సుంకమ్మ, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు: అంగన్వాడీల సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేపట్టిన సమ్మె గూడూరులో 29వ రోజుకు చేరుకుంది. గూడూరు లో అంగన్వాడీల సమ్మెపై తప్పుడు ప్రచారం చేసిన ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకష్ణారెడ్డి చిత్రపటాలను దహనం చేశారు. అంగన్వాడి వర్కర్స్ అండర్ హెల్పర్స్ యూనియన్ నాయకులు అరుణ, ఇందుమతి,మద్దమ్మా, సిఐటియు డివిజన్ కార్యదర్శి జే,మోహన్ లు మాట్లాడారు.



పత్తికొండ పోలీస్‌స్టేషన్‌లో బైటాయించిన అంగన్‌వాడీలు



జిజిహెచ్‌ను సందర్శించిన కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోని అత్యవసర విభాగాన్ని కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి ఎస్‌పి సింగ్ బగేల్ మంగళవారం సందర్శించారు. అత్యవసర విభాగంలో ఉన్న రోగులను పరామర్శించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇక్కడ వసతులు ఎలా ఉన్నాయి? డాక్టర్లు ఏ విధంగా ట్రీట్మెంట్ ఇస్తున్నారని ప్రశ్నించారు?. పేషంట్ స్పందిస్తూ నా పేరు ప్రేమ్ నాయక్, కడపజిల్లా మైలవరం మండలం రంగశాలపల్లి నివాసిని డిసెంబర్ 26న మా ఊరి నుండి వేరే ప్రాంతానికి పని మీద వెళ్తుండగా బైక్ యాక్సిడెంట్ జరిగిందన్నారు. వెంటనే కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చేర్పించారని, ఇక్కడ ఉన్న వైద్యులు చాలా బాగా వైద్యం ఇస్తున్నారన్నారు. మౌలిక సదుపాయాలు కూడా బాగున్నాయన్నారు. అనంతరం పేషంట్ల రిజిస్టర్లను మంత్రి పరిశీలించారు. న్యూ లెక్చరర్స్ గ్యాలరీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులను మంజూరు చేస్తుందని తెలిపారు. మంజూరైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయాలని చెప్పారు. భవిష్యత్తులోనూ రాష్ట్రాలకు ప్రజల ఆరోగ్యం మెరుగుపరిచేందుకు నిధులను కేటాయిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటరంగారెడ్డి, కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి సుధాకర్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హరి చరణ్, సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ వెంకటేశ్వరరావు, మాజీ రాజ్యసభ సభ్యులు టిజి.వెంకటేష్ పాల్గొన్నారు.

వైఎస్.జగన్ ప్రజాసంకల్పయాత్రకు ఐదేళ్లు

ఎస్‌బిఐ సర్కిల్ వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఘనంగా వేడుకలు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర పూర్తయి నేటికి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా కర్నూలు నగరంలోని ఎస్‌బిఐ సర్కిల్ వైఎస్ఆర్ విగ్రహం ముందు కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. నగరమేయర్ బివైరామయ్య, నగర ఆధ్యక్షురాలు సత్యనారాయణమ్మ, గోశాల చైర్మన్ ఆది మోహన్ రెడ్డి, రైల్వే ప్రసాద్, కో-ఆప్షన్ మెంబెర్ నయీం పాషా, క్లస్టర్ ప్రెసిడెంట్ కేదార్ నాథ్, క్లస్టర్ ప్రెసిడెంట్ మాబుస, కార్పొరేటర్లు యూనుస్‌బాషా, ఫారజ్‌ఖాన్, షేక్‌అహ్మద్, రాజేశ్వర్‌రెడ్డి, వాసు, షాషావాలి, జిల్లా యూత్ ప్రెసిడెంట్ సితారఇర్ఫాన్, నాయకులునవీన్, బెస్త నవీన్, ఫైరోజ్, రాజేశ్వరమ్మ, ప్రభుదాస్, జమ్మన్న, రాజేష్ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు సిగ్గుచేటు : యుటిఎఫ్

ప్రజాశక్తి - ఆదోని


ఆదోనిలో మాట్లాడుతున్న గాదిలింగప్ప

విజయవాడలో జరిగే ధర్నాలో పాల్గొనేందుకు వెళ్తున్న నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గు చేటని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గాది లింగప్ప విమర్శించారు. మంగళవారం ఆదోనిలోని యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో సమావేశంలో ఆయన మాట్లాడారు. శాంతియుతంగా ధర్నా చేయడానికి సిద్ధమైన నాయకులను అరెస్టు చేయడం దారుణమని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను హరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మల్లికార్జున, ఆదోని రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు హుస్సేని, రామాంజనేయులు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు షేకన్న, నారాయణ, కృష్ణుడు, మల్లయ్య, లింగన్న, సుధాకర్, రాముడు, రంగన్న, వీరన్న, రాజా హుస్సేన్ పాల్గొన్నారు. **పెద్దకడబూరులో** యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రశాంత్ భూపాల్, శివకుమార్ మాట్లాడారు. **కౌతాళంలో** యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు జీవిత, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి ఓంకార్ మాట్లాడారు. సీనియర్ నాయకులు బసప్ప, మంగరాజు, నారాయణ, సుధాకర్, శాంభవి పాల్గొన్నారు.

పేదలను లక్షాధికారులను చేయడమే లక్ష్యం

- వైసిపి ఇన్‌ఛార్జీ జయమనోజ్ రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని


సమస్యలు తెలుసుకుంటున్న జయమనోజ్ రెడ్డి

గాంధీజీ కలలుగన్న ఆశయాలకు అనుగుణంగా ప్రతి పేదను లక్షాధికారిని చేయడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంకల్పమని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ జయ మనోజ్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆదోనిలోని టీచర్స్ కాలనీ, శ్రీనివాస్ నగర్‌లో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కరోనా కష్టకాలాల్లో కూడా వివక్ష లేకుండా ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇన్ని పథకాలు అమలు చేయలేదన్నారు. ఇది కేవలం జగన్మోహన్ రెడ్డికే సాధ్యమని తెలిపారు. 2024లో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని, సాయి ప్రసాద్ రెడ్డిని గెలిపించుకుంటే రాష్ట్రంతోపాటు ఆదోని మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. వైసిపి పట్టణ అధ్యక్షులు బి.దేవా, మున్సిపల్ ఛైర్మన్ బోయ శాంత, వార్డు ఇన్‌ఛార్జీ శేషిరెడ్డి, వినోద్ రెడ్డి, కోటిరెడ్డి, సురేష్, సన్నీ శ్రీనివాస్ రెడ్డి, గురెడ్డి లక్ష్మిరెడ్డి, ధనుంజయ రెడ్డి, పాండు రెడ్డి కోటిరెడ్డి, చక్రి, దాసు, రఘునాథ్ రెడ్డి, భీమ్ రెడ్డి, మంజు రెడ్డి, కౌన్సిలర్లు చలపతి, అశోక్, చిన్న, సంజీవ్, ఉప్పర గోవిందు, హరికృష్ణ, తాయన్న, ఈశ్వర్, లక్ష్మి, రాము పాల్గొన్నారు.

అంబేద్కర్ మరువలేని వ్యక్తి : ఎంపిపి

ప్రజాశక్తి - చిప్పగిరి


పింఛన్లను అందజేస్తున్న ఎంపిపి హేమలత

ప్రజలకు రాజ్యాంగం రూపంలో అత్యంత విలువైన సమాచారాన్ని అందజేసిన వ్యక్తి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని, ఎప్పుడూ మరువలేని వ్యక్తి అని ఎంపిపి జూటూరు హేమలత, సర్పంచి నీలకంఠ తెలిపారు. మంగళవారం మండలంలోని దేగలపాడు గ్రామంలో సర్పంచి నీలకంఠ ఆధ్వర్యంలో జనభాగీ ధర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 19న విజయవాడలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ప్రతిష్టాపన చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామం నుంచి ఐదుగురు సభ్యులను అక్కడ పంపించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. అనంతరం దేగులపాడు గ్రామంలో మంజూరైన కొత్త పింఛన్లను సర్పంచి నీలకంఠ ఆధ్వర్యంలో ఎంపిపి జూటూరు హేమలత చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. వైసిపి నాయకులు లాలు స్వామి, పంచాయతీ కార్యదర్శి నరసింహులు, సోషల్ వెల్ఫేర్ నాయక్ పాల్గొన్నారు.

'నేడు మండలంలో భువనేశ్వరి పర్యటన'

గోనెగండ్ల : మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి బుధవారం మండలంలోని వివిధ గ్రామాల్లో 'నిజం గెలవాలి' కార్యక్రమంలో పాల్గొననున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. మంగళవారం టిడిపి మండల నాయకులు బేతాళ బడేసాబ్, తిరుపతయ్య నాయుడు, రమేష్ నాయుడు, అచ్చుగట్ల ఫక్రుద్దీన్, నూర్ అహ్మద్, అడ్వకేట్ చంద్రశేఖర్, రంగస్వామి నాయుడు, భారతం రహమతుల్లా, జిలాని మాట్లాడారు. చంద్రబాబు నాయుడు అరెస్టు నేపథ్యంలో ఆకస్మికంగా మృతి చెందిన కుటుంబాలను పరామర్శించేందుకు భువనేశ్వరి పర్యటించనున్నట్లు తెలిపారు. మండలంలోని బి.అగ్రహారం గ్రామంలో సుధాకర్ నాయుడు, అల్వాలలో వీరన్న, ఎర్రబాడులో కౌలుట్లయ్య కుటుంబాలను సందర్శించి, ఆర్థిక సహాయం అందించనున్నట్లు చెప్పారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే వరకు

ఉద్యమాన్ని ఆపేది లేదు

- విజయవంతమైన జైల్ బరో

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదని నాయకులు హెచ్చరించారు. మంగళవారం ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ చేపట్టిన సమ్మె 29వ రోజుకు చేరింది. వామపక్షాలు, కార్మిక సంఘాలు అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా జైల్ బరోను చేపట్టాయి. సమ్మె శిబిరం నుంచి శివ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్వాడీలు మానవహారంగా ఏర్పడి రోడ్డుపై బైఠాయించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో పట్టణ సిఐ మధుసూదన్, ఎస్ఐ మస్తాన్ వలీ వామపక్ష, కార్మిక సంఘ నాయకులు రామాంజనేయులు, గోవిందు, హనుమంతు, రాముడు, రంగన్న, విజయేంద్ర రాజు, ప్రసాద్‌ను అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. అంతకుముందు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.రామాంజనేయులు, తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు సి.గోవిందు, బి.రాముడు, సిపిఐ పట్టణ కార్యదర్శి రంగన్న, ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు విజయేంద్ర, ఐఎఫ్‌టియు నాయకులు ఎస్.రాజు, కె.ప్రసాద్, అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి బి.గోవర్ధనమ్మ, పట్టణ, మండల నాయకులు ఎస్.నాగలక్ష్మి, శైలజ, నీరజ మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలో రాకముందు అంగన్వాడీలకు తెలంగాణ కంటే రూ.వెయ్యి జీతం ఎక్కువగా ఇస్తామని హామీ ఇచ్చారని, హామీని విస్మరించి అంగన్వాడీల సమ్మెపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం సిగ్గుచేటని విమర్శించారు. రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు, తాలూకా నాయకులు లక్ష్మీ నరసయ్య, అబ్దుల్లా, ఆటో యూనియన్ కార్యదర్శి రాజు, మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి.రాజు, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ కుమార్, అంగన్వాడీ యూనియన్ బాధ్యులు మల్లేశ్వరి, శారద, కృష్ణవేణి, బసమ్మ, తులసి, గాయత్రి, పార్వతి, పుష్పావతి, గ్రేసమ్మ, పద్మలత, మేరీ, నాగేశ్వరమ్మ, నాగలక్ష్మి, నిర్మల, లత, మున్నీ, సుమిత్ర, లక్ష్మీదేవి, సేమియా పాల్గొన్నారు. **ఆదోనిలో** 'జైల్ బరో'లో భాగంగా మున్సిపల్ గ్రౌండ్ నుంచి భీమాస్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.ఈరన్న, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు అజయ్ బాబు, సిఐటియు పట్టణ సీనియర్ నాయకులు మహానంద రెడ్డి, ఎఐటియుసి పట్టణ సీనియర్ నాయకులు ఒ.బి.నాగరాజు మాట్లాడారు. నాయకులను పోలీసులు అరెస్టు చేసి టూ టౌన్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బి.తిప్పన్న, పిఎస్.గోపాల్, నాయకులు డి.లక్ష్మన్న, డి.కృష్ణమూర్తి, ఎఐటియుసి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు భీమేష్, బి.ఎంకప్ప, నాయకులు షేక్షావలీ, కల్లుబావి రాజు, సుదర్శన్ పాల్గొన్నారు. **కౌతాళంలో** 'మా కుటుంబ సభ్యులు ఆకలితో అలమటిస్తున్నారు. మమ్మల్ని జైలులో పెట్టాల'ని అంగన్వాడీలు మూకుమ్మడిగా పోలీసు స్టేషన్‌ను ముట్టడించారు. 'అన్నమైనా పెట్టండి. వేతనాలన్నా పెంచండి' అనే నినాదాలతో స్టేషన్ దద్దరిల్లింది. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య, ప్రాజెక్టు ఉపాధ్యక్షులు విజయలక్ష్మి, మండల కార్యదర్శి మేలిగిరి ఈరన్న, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు వీరేశ్ పాల్గొన్నారు.


ఎమ్మిగనూరు రోడ్డుపై బైఠాయించిన నాయకులు

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయి

ప్రజాశక్తి - పెద్దకడబూరు

అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పెద్దకడబూరులో అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. అంగన్వాడీలు చేస్తున్న ఉద్యమానికి అన్ని కార్మిక సంఘాలతో పాటు విద్యార్థి, యువజన సంఘాల మద్దతు ఉందని తెలిపారు. భయపడాల్సిన పనిలేదని, ప్రభుత్వంతో తాడోపేడో తెలుసుకోవాల్సిందేనని చెప్పారు. సిఐటియు గౌరవాధ్యక్షులు తిక్కన్న, రైతుసంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పరమేష్, అంగన్వాడీ యూనియన్ నాయకులు జయమ్మ, చిట్టెమ్మ, సుకన్య, థెరిస్సమ్మ, అరుణ, శారద పాల్గొన్నారు. **ఎమ్మిగనూరులో** అంగన్వాడీలు చేపట్టిన సమ్మెకు సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయి మద్దతు తెలిపారు. ఎమ్మిగనూరులో దీక్షా శిబిరాన్ని సందర్శించి ఆయన మాట్లాడారు. **ఆదోనిలో** మంగళవారం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ, యూనియన్ నాయకులు వరలక్ష్మి, పద్మ, జానకి అధ్యక్షతన దీక్షలు కొనసాగించారు. శిబిరం దగ్గరకు అడ్వకేట్లు నాగేంద్రయ్య, మల్లికార్జున స్వామి, సిడబ్ల్యుసి హమాలీ యూనియన్ నాయకులు మారెన్న, ఉరుకుంద వెళ్లి మద్దతు తెలిపారు. సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, పిఎస్.గోపాల్, అధ్యక్షులు రామాంజనేయులు, ఎఐటియుసి నాయకులు వీరేష్, విజయ్, సోమక్క, సరోజ, గీత, రేణుక, మీనా కుమారి, రిజ్వాన, సోమేశ్వరి, శారద, గౌసియా, గీతా పాల్గొన్నారు. **ఆలూరులో** 29వ రోజు సమ్మెలో భాగంగా శిబిరంలో అంగన్వాడీలు బింగులు తీస్తూ నిరసన చేపట్టారు. అంగన్వాడీలకు సీనియర్ న్యాయవాది వాయుజీవోత్తమ రావు, షాకీర్ మద్దతు తెలిపారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి.నారాయణ స్వామి, అంగన్వాడీ యూనియన్ తాలూకా కార్యదర్శి జయశ్రీ, డివైఎఫ్ఐ నాయకులు మైనా, అంగన్వాడీ యూనియన్ నాయకులు భారతి, బాలరంగమ్మ, లక్ష్మీ, సరస్వతి, సుజాత, ప్రభావతి, పుష్పవతి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు. **మంత్రాలయం** నియోజకవర్గంలో పర్యటించిన భువనేశ్వరికి సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు వినతిపత్రం అందజేశారు. పెద్దకడబూరులో సిఐటియు నాయకులు తిక్కన్న నేతృత్వంలో రోడ్డుపై అడ్డంగా నిలిచి భువనేశ్వరి వాహనాన్ని నిలిపి వేసి ఆమెతో డిమాండ్లపై చర్చించారు. కోసిగిలో సిఐటియు నాయకులు రాముడు ఆధ్వర్యంలో టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి.నాయుడు, టిడిపి ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డితో మాట్లాడారు. మంత్రాలయంలో సిఐటియు మండల కార్యదర్శి హెచ్.జయరాజు ఆధ్వర్యంలో భువనేశ్వరికి వినతిపత్రం అందజేశారు. అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్ష, ఉపాధ్యక్షులు విశాలాక్షి, భీమేశ్వరి, ద్రాక్షాయని, ఉమామహేశ్వరి, సుజాత, ప్రమీల, సిఐటియు నాయకులు ప్రాణేష్, అంజి, ఆంధ్రయ్య పాల్గొన్నారు.


ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న గౌస్‌దేశాయి

భువనేశ్వరిని కలిసిన గుడిసె కృష్ణమ్మ

ప్రజాశక్తి - ఆదోని

టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్‌టిఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్ నారా భువనేశ్వరిని టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె ఆది కృష్ణమ్మ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మంగళవారం ఓర్వకల్లు విమానాశ్రయంలో ఆమెను కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ కక్ష పూరితంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అక్రమంగా కేసులు బనాయించి అరెస్టు చేయించి జైలులో పెట్టించారని తెలిపారు. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక అనేకమంది టిడిపి నాయకులు, కార్యకర్తలు మృతి చెందారని చెప్పారు. ఆ కుటుంబాలను పరామర్శించడానికి, వారికి అండగా ఉండేందుకు భువనేశ్వరి కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గంలో పర్యటిస్తున్నారని తెలిపారు.


భువనేశ్వరికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న గుడిసె ఆది కృష్ణమ్మ

'ఎఫ్ఆర్'లో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి- దేవనకొండ

దేవనకొండలోని ఎఫ్ఆర్ హైస్కూల్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు కరస్పాండెంట్ పి.రఘునాథ తెలిపారు. మంగళవారం నిర్వహించిన పోటీల్లో పాఠశాలకు చెందిన 20 గ్రూపు టీములు పాల్గొన్నాయని చెప్పారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు ముగ్గుల కళా ప్రతిభను బాగా ప్రదర్శించి రంగులు వేసి ఇతరులను ఆకట్టుకున్నారని తెలిపారు. ముగ్గుల పోటీల్లో న్యాయనిర్ణేతలుగా ముగ్గురితో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యార్థులు వేసిన ముగ్గులను కమిటీ పరిశీలించి విజేతలను ప్రకటించిందని చెప్పారు. 3, 4, 5, 6, 7, 8, 9వ తరగతులకు చెందిన విద్యార్థులు బాగా వేసినందుకు కరస్పాండెంట్ రఘునాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.ఉచ్చీరప్ప, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కె.ఉచ్చీరప్ప, అలారుదిన్నె మాజీ సర్పంచి రామారావు నాయుడు బహుమతులను ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు వసంత, లక్ష్మి, శ్రావణి, షబానా, హేమలత, ఉష, నాగవేణి, నాగలక్ష్మి, బద్రున్నీసా, సునీత. పరమేష్, తారామని పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు

టిడిపి ప్రభుత్వం రాబోతుంది...

- కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటాం

- నారా భువనేశ్వరి

ప్రజాశక్తి - కౌతాళం

రానున్న ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి తెలిపారు. మంగళవారం కౌతాళం మండలం వల్లూరు గ్రామంలో కార్యకర్త వడ్డే ఈరమ్మ కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక మృతి చెందిన ఈరమ్మ (50) భర్త ఈరయ్య, కుమారులు పెద్ద నాగేష్, చిన్న నాగేష్, కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధిత కుటుంబానికి రూ.3లక్షల చెక్కు అందజేశారు.

ఘన స్వాగతం : భువనేశ్వరికి టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. టిడిపి సీనియర్ నాయకులు ఉల్లిగయ్య సతీమణి మాజీ ఎంపిపి ఛాముండేశ్వరి, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ నాయుడు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి.నాయుడు, ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి, మండల కన్వీనర్ ఉల్లిగయ్య, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప, వెంకటపతి రాజు, టిప్పు సుల్తాన్, నియోజకవర్గ వాల్మీకి నాయకులు ముత్తు రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, రామ్ రెడ్డి పాల్గొన్నారు. **పెద్దకడబూరుకు** చెందిన హరిజన గోపాల్ కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. కుటుంబ సభ్యులు ఓదార్చి మృతుని భార్య జయశీలమ్మకు రూ.3లక్షల చెక్కును అందజేశారు. టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి.నాయుడు, ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి, ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, ఆదోని మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె ఆది కృష్ణమ్మ, దివాకర్ రెడ్డి, వెంకటేశ్వరమ్మ, నరవ శశి రేఖ పాల్గొన్నారు.


కౌతాళంలో భువనేశ్వరికి చిత్రపటం అందజేస్తున్న నాయకులు

ఘనంగా ఫాతిమా షేక్ జయంతి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

ముస్లిం తొలి మహిళా ఉపాధ్యాయులు, దేశ తొలి ఉపాధ్యాయులు సావిత్రి బాయి పూలేతో కలిసి పని చేసిన ఫాతిమా షేక్ జయంతిని నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఉర్దూ)లో బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పి.మాదన్న, ఉపాధ్యాయులు డి.హసీనా, షమా మున్నీ, పూలే, అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ఎస్.ప్రతిభా భారతిలు ఫాతిమా షేక్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఉపాధ్యాయులు డి.కేశవయ్య గానంతో అందరినీ ఉత్సాహపరిచారు. పూలే, అంబేద్కర్ ఐడియాల జీ కన్వీనర్ ఎసి.దేవదానం, పూలే, అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు ఎస్.నరసన్న, కె.నాగరాజు, వి.తిరుపతి, మహానంది, బి.సుధాకర్, ప్రభుత్వ బాలికల కళాశాల లెక్చరర్ హరి పాల్గొన్నారు.

మాకూ జీతాలు పెంచాలి

- మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి ఆదోని

'మేమేం పాపం చేశాం. మాకూ జీతాలు పెంచాల'ని మున్సిపాలిటీ కార్మికులు మంగళవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, పిఎస్.గోపాల్ మాట్లాడారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, ఇన్స్యూరెన్స్, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. **ఎమ్మిగనూరు** పట్టణంలో మున్సిపల్ కార్మికులు ఎంబి చర్చి నుంచి సోమప్ప సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ శాఖ మంత్రి దిష్టిబొమ్మకు శవ యాత్ర నిర్వహించి దిష్టిబొమ్మను దహనం చేశారు. సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు తాలూకా నాయకులు రాముడు, రంగన్న, రాజు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిపై అవగాహన

ప్రజాశక్తి - మంత్రాలయం

ఎన్నికల నియమావళి, విధి విధానాలపై సెక్టోరియల్ మెజిస్ట్రేట్లు, పోలీసు అధికారులకు ఎమ్మిగనూరు డీఎస్పీ సీతారామయ్య ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ మాట్లాడారు. రానున్న ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేంద్రాలపై అధికారులకు విధివిధానాల గురించి వివరించారు. తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్ పరిధిలోని బూత్‌లలో ఎన్నికల అధికారులతో కలిసి సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మంత్రాలయం సిఐ శ్రీనివాసులు, కోసిగి సిఐ ప్రసాద్, మంత్రాలయం ఎస్ఐ వేణుగోపాల్ రాజు, నియోజకవర్గ ఎన్నికల డిప్యూటీ అధికారి శశి శేఖర్, ఎఎస్ఐ ఆనంద్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ కృష్ణయ్య, ఎఒ జీరా గణేష్ పాల్గొన్నారు.

రాఘవేంద్రుని దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీరాఘవేంద్రస్వామిని పాలకొండ ఎమ్మెల్యే, ఎస్టిమేట్ కమిటీ ఛైర్మన్ కళావతి, అడిషనల్ జిల్లా న్యాయమూర్తి ప్రతిభాదేవి వేర్వేరుగా దర్శించుకున్నారు. మంగళవారం దర్శనార్థం ఆలయం చేరుకున్న వారికి శ్రీమఠం అధికారులు స్వాగతం పలికారు. గ్రామదేవత మంచాలమ్మను, రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. తహశీల్దార్ చంద్రశేఖర్, ఎఎస్ఐ ఆనంద్ రెడ్డి, విఆర్ఒ భీమన్న గౌడ్ ఉన్నారు.

దేవేంద్రప్పకు టిడిపి టిక్కెట్ ఇవ్వాలి

- కురువ సంఘం నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మాన్వి దేవేంద్రప్పకే నియోజకవర్గం నుంచి టిడిపి ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వాలని కురువ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వారు పట్టణంలోని బీరలింగేశ్వర స్వామి దేవాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాన్వి దేవేంద్రప్ప 30 ఏళ్లుగా ఒకే పార్టీలో ఉంటూ, ఆదోని వైస్ ఎంపిపిగా, పెద్దహరివాణం సర్పంచిగా, ఆదోని జడ్‌పిటిసిగా, ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా ఎన్నో పదవులు అలంకరించి సేవలు అందించారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆరుసార్లు ఆదోని ఎమ్మెల్యేగా పోటీ చేస్తే ప్రతిసారీ ఆయన వెంట ఉండి ఆయన గెలుపు కోసం కృషి చేశారన్నారు. కాంగ్రెస్ హయాంలోనే పెద్దహరివాణం సర్పంచిగా భారీ మెజారిటీతో గెలుపొందారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేకూరాలంటే దేవేంద్రప్పకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వాలని కోరారు. ఆదోని నుంచి దేవేంద్రప్పకి టిక్కెట్ ఇస్తే 40 వేల మెజారిటీతో గెలిపించి ఆదోని నియోజకవర్గాన్ని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు బహుమతిగా ఇస్తామని సంఘం నాయకులు తెలిపారు. దేవేంద్రప్పకు టిక్కెట్ ఇస్తే ఆదోని, ఆలూరు, మంత్రాలయం, పత్తికొండ, కోడుమూరు, కర్నూలు నియోజక వర్గాల్లోని కురువలు టిడిపి వెంట నడుస్తారని చెప్పారు. కురువ సంఘం నాయకులు భాను ప్రకాష్, వీరేష్, రమేష్, బిఎన్.వెంకటేష్, ద్వారక రెడ్డి, వెంకటేష్, హాల్వి గర్జప్ప, పరమేష్, గర్జప్ప, నాగరాజ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

డమ్మీ ఎమ్మెల్యేలతో రాష్ట్రం నాశనం

- జనసేన, టిడిపి కూటమితోనే రాష్ట్ర భవిష్యత్తు

- జనసేన ఇన్‌ఛార్జీ వెంకప్ప

ప్రజాశక్తి-ఆలూరు

అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం రాజకీయ కక్షలకే ప్రాధాన్యత ఇస్తూ, నియోజకవర్గాలలో డమ్మీ ఎమ్మెల్యేలు, మంత్రులను పెట్టి రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసిందని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జీ తెర్నేకల్ వెంకప్ప విమర్శించారు. మంగళవారం ఆలూరులోని ఉమా ఫంక్షన్ హాలులో జనసేన నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఆలూరు మండల బాధ్యులు రంజిత్ అధ్యక్షత వహించారు. ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలతో కలిసి సాయిబాబా ఆలయం నుంచి ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా ఆదోని ఇన్‌ఛార్జీ మల్లప్ప హాజరయి మాట్లాడారు. తెర్నేకల్ వెంకప్ప చదువుకున్న వ్యక్తిత్వం గల మనిషి అని, ఉద్యోగానికి న్యాయం చేస్తూనే వెనుకబడిన నియోజకవర్గ ప్రజలకు మంచి చేయాలనే తపనతో గ్రామాల్లో తిరిగి ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నారని తెలిపారు. నిరుపేదలకు సహాయ, సహకారాలు అందిస్తున్నారని, ఆలూరు వ్యాధులతో ఇబ్బంది పడుతున్న ముగ్గురు చిన్నారులకు రూ.లక్షలు ఖర్చు పెట్టి ఆపరేషన్ చేయించి ప్రాణాలను కాపాడారని తెలిపారు. వెంకప్ప మాట్లాడుతూ... నియోజకవర్గంలో డమ్మీ మంత్రి, కుటుంబం అభివృద్ధి చెందిందే తప్ప నియోజకవర్గ అభివద్ధి జరగలేదని విమర్శించారు. ప్రజా వ్యతిరేకత, వైసిపి నాయకులు, కార్యకర్తల వ్యతిరేక సర్వేతో ఎమ్మెల్యే సీటు రాలేని స్థితిలో ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో జగన్‌కు, నియోజకవర్గంలో మంత్రి గుమ్మనూరుకు భవిష్యత్తు లేదని చెప్పారు. రాష్ట్ర, నియోజకవర్గ భవిష్యత్తు జనసేన, టిడిపి కూటమిదేనని తెలిపారు. ఛత్రపతి, మునీర్, నందు, యశోద, అరవింద్, ఉదయ్, అనుమేష్, జగన్, శివ, వీరేష్, ఆంథోని, అశోక్, అరుణ్, బాష, చంద్ర, పవన్, చంద్రమౌళి, చంద్రమోహన్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తెర్నేకల్ వెంకప్ప

రైతులకు అండగా బెల్డోన సహకార బ్యాంకు

- సహకార బ్యాంకు ఛైర్మన్ మల్లికార్జున

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలో ప్రతి రైతుకూ బెల్డోన సహకార బ్యాంకు విరివిగా రుణాలు అందజేస్తోందని, రైతులు కూడా బ్యాంకుకు సకాలంలో రుణాలు చెల్లించాలని బెల్డోన సహకార సంఘం ఛైర్మన్ మల్లికార్జున కోరారు. మంగళవారం కర్నూలులో జిల్లా కోఆపరేటివ్ బ్యాంకు కార్యాలయంలో ఛైర్మన్ విజయ మనోహరి, జిల్లా కోఆపరేటివ్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి రామాంజనేయులు, జిల్లా డిసిఒను కలిసి బ్యాంకులో జరిగిన ప్రోగ్రెస్‌పై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బెల్డోన సహకార బ్యాంకులో దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంకు సిఇఒ హరికృష్ణ పాల్గొన్నారు.


విజయ మనోహరికి పుష్పగుచ్ఛం మల్లికార్జున

జగనన్న భూ హక్కు పత్రాలు అందజేత


హక్కు పత్రం అందజేస్తున్న మాజీ సర్పంచి ఆకాష్ రెడ్డి

ప్రజాశక్తి - కోసిగి

మండలంలోని అగసనూరు గ్రామంలో వైఎస్ఆర్ శాశ్వత భూహక్కు పత్రాలు, జగనన్న పట్టాలు అందజేశారు. ఇటీవల జరిగిన భూ రీసర్వేలో భాగంగా అర్హులైన రైతులకు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వైసిపి మండల ఇన్‌ఛార్జీ మురళీమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు భూ హక్కు పత్రాలను మంగళవారం మాజీ సర్పంచి ఆకాష్‌రెడ్డి అందజేశారు. విఆర్ఒ రాఘవేంద్ర, ఉప సర్పంచి కర్రెప్ప, ఎంపిటిసి ప్రహ్లాద్, నాయకులు హనుమప్ప, నరసయ్య, కోసిగి కర్రెప్ప, శివయ్య, రమేష్, యువ నాయకులు బాబు రెడ్డి, బస్సన్న, సతీష్, రవి, తిరుమలేష్, వీరేష్ పాల్గొన్నారు.

కొత్త పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి- దేవనకొండ

మండలంలోని తెర్నేకల్ గ్రామంలో నూతనంగా మంజూరైన 31 పింఛన్లను సర్పంచి అరుణ్ కుమార్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం రూ.2500 నుంచి రూ.3 వేలకు పెంచారని తెలిపారు. ఎంపిటిసి నామాల శ్రీను, ఉప సర్పంచి భర్త బెల్ ఈరన్న, మాజీ ఎంపిటిసి చాప ఈరన్న, పంచాయతీ కార్యదర్శి సునీత, వెల్ఫేర్ అసిస్టెంట్లు వేదవతి, మీనాక్షి, వైసిపి నాయకులు ఏసేపు, లింగన్న, నాగన్న, శివ, చాకలి బడేసాబ్ పాల్గొన్నారు. **ఆస్పరి** మండలంలోని శంకరబండ గ్రామంలోని సచివాలయంలో కొత్తగా మంజూరైన 6 పింఛన్లను లబ్ధిదారులకు సర్పంచి విజయలక్ష్మి చేతుల మీదుగా అందజేశారు. సర్పంచి విజయలక్ష్మి, వైసిపి మండల కోకన్వీనర్ పురుషోత్తం రెడ్డి మాట్లాడారు. వెల్ఫేర్ ఆయిషా పాల్గొన్నారు.

'రైతుల సేవలో నాబార్డ్ సంస్థ'

ప్రజాశక్తి - చిప్పగిరి

వ్యవసాయంలో రైతులను మరింత ప్రోత్సహించాలని ఉద్దేశంతో నాబార్డు సంస్థ రైతులకు అనేక సేవలను అందజేస్తోందని నాబార్డ్ సంస్థ డిడిఎం సుబ్బారెడ్డి తెలిపారు. మంగళవారం నాబార్డ్ డిడిఎ సుబ్బారెడ్డి చిప్పగిరి భూమి పుత్ర రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్‌ను మానిటరింగ్‌లో భాగంగా సందర్శించారు. భూమి పుత్ర రైతు ఉత్పత్తి దారుల కంపెనీ ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. అలాగే కంపెనీ సభ్యులకు పూర్తి పారదర్శకంగా అన్ని విషయాలూ తెలియజేయాలని డైరెక్టర్లకు సూచించారు. నాబార్డ్ వారి సహకారం సిఎస్ఎస్ పథకంలో భాగంగా ఎఫర్ట్ సంస్థ మండలంలోని చిప్పగిరి, నగరడోన, బెల్డోన, నేమకల్లు గ్రామాల రైతులతో భూమిపుత్ర రైతు ఉత్పత్తి దారుల కంపెనీని ఏర్పాటు చేసినట్లు సిఇఒ స్వర్ణలత తెలిపారు. కంపెనీ డైరెక్టర్లు గోవిందరాజులు, ఎఫర్ట్ కోఆర్డినేటర్ భానోదయ, కంపెనీ సభ్యులు జగదీష్ గౌడ్, నాగరాజు గౌడ్, ఉరుకుంద రెడ్డి, తిక్క స్వామి, రైతులు పాల్గొన్నారు.


సూచనలు ఇస్తున్న డిడిఎం సుబ్బారెడ్డి

'అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు'

ప్రజాశక్తి-ఆలూరు

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా తెలిపారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ముఖ్యమంత్రి కార్యాలయ ముట్టడికి పిలుపునివ్వడంతో రెండు రోజుల ముందుగానే సోమవారం రాత్రి డివైఎఫ్ఐ నాయకులు మైనా, సురేష్‌ను ముందస్తు అరెస్టు చేశారు. మంగళవారం మైనా మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగులకు ఇచ్చిన మాట తప్పి మడమ తిప్పారని విమర్శించారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈనెల 10న 'చలో సిఎం కార్యాలయం ముట్టడి'కి పిలుపునిచ్చినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంత మందిని అరెస్టు చేసినా ఉద్యమాన్ని ఆపలేరన్నారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన రెండవ ఆదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు :: నంద్యాల

IP. No. 3/ 2023

Musalaiahgari Bharath Kumar. ...పిటిషనర్

వర్సెస్

1)SDS Ramcides Crop science pvt. Ltd & ఇతరులు ....రెస్పాండెంట్స్

7) Sri Guru Datta Agro Agencies, Rep by its Managing Director, # 7/97/28/A, Godown No.6, Venkata Reddy Godewn, Near Hanuman weigh bridge, Kurnool town & District.

9) Sri Sai Biotech, Rep by its Managing Director, Door No. 76/106-A-2-1-3, Shop No.2, Gururaghavendra Nagar, Bellary Chourastha, Kurnool town & District.

R7, & R9 **రెస్పాండెంట్స్‌కు నోటీసు ప్రకటన**

పై I.P దావా నందు పిటిషనర్ తనను దివాలాదారునీగా ప్రకటించమని రెస్పాండెంట్స్ పైన దావా దాఖలు చేసి ఉన్నాడు. పై I.P దావయందు పిటీషనర్, ప్రతివాదులైన R7, R9 లకు పోస్టు ద్వారా కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిన తీసుకోనందున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు పై తేదీన 24-1-2024న వాయిదాకు ఉ.10-30 గంటలకు స్వయముగా గాని, వకీల్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను, లేనియెడల మీ అంతటా పరోక్షంగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేదీ : 24-1-2024

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఇట్లు
A. శ్రీనివాసశర్మ,
G. మద్దిలేటి యాదవ్
అడ్వకేట్,
నంద్యాల.



విద్యార్థులకు సాంకేతిక సహకారం : డిఇఒ

ప్రజాశక్తి - పాణ్యం

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యార్థుల ద్వారా సాంకేతిక సహకారం అందించడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని ఆర్‌జిఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఆన్‌లైన్‌లో రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ మండలి చైర్మన్ ప్రొఫెసర్ హేమచంద్ర రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్‌లు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్‌ల నిర్వహణ ప్రభుత్వ పాఠశాలల్లో సక్రమంగా లేకపోవడంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. అనంతరం డిఇఒ మాట్లాడుతూ అటల్ టింకరింగ్ ల్యాబ్‌లలో విద్యార్థులకు మెరుగైన ప్రయోగాలు, అభ్యాసం చేయడానికి జిల్లావ్యాప్తంగా మూడు ఇంజినీరింగ్ కళాశాలలోని 2 వేల మంది ఫైనల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు విద్యాశాఖ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఒ కోటయ్య, సిఎస్ఈ హెచ్ఒడి డాక్టర్ సుబ్బారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

జైలుభరో ఉద్ధృతం



నంద్యాలలో టెక్కె ఎస్‌బిఐ సర్కిల్‌లో రోడ్డుపై బైఠాయించిన అంగన్‌వాడీలు

- నాయకులు అరెస్టు, విడుదల - రహదారిపై అంగన్వాడీలు బైఠాయింపు
- 29వ రోజు కొనసాగిన నిరవధిక సమ్మె
- ఎస్మా ప్రయోగం దుర్మార్గం : సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

అంగన్వాడీలు నిరవధిక సమ్మెలో భాగంగా 29వ రోజు మంగళవారం నంద్యాల జిల్లాలో చేపట్టిన జైలుభరో కార్యక్రమం ఉధృతంగా సాగింది. జీతాలు పెంచబోమంటూ సజ్జల చేసిన ప్రకటనపైన అంగన్వాడీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ జీతాలు పెంచాల్సిందేనని, సమస్యలు పరిష్కరించాలని న అంగన్‌వాడీలు, నాయకులు నంద్యాల టెక్కె ఎస్‌బిఐ సర్కిల్ వద్దకు ర్యాలీగా వెళ్లి రహదారిపై బైఠాయించారు. 'సమస్యలు పరిష్కరించాలి.. సిఎం జగన్, సజ్జల, బొత్స తప్పుడు ప్రచారం ఆపాలి.. జీతాలు పెంచమంటే మాపైన ఎస్మా ప్రయోగిస్తావా.. ఖాబర్దార్ సిఎం, మమ్మల్నే విధుల నుండి తొలగిస్తావా సిఎం సారు.. వచ్చే ఎన్నికల్లో మా సత్తా చూపిస్తాం..' అంటూ నినదించారు. అంగన్వాడీలు చేపట్టిన ఆందోళనతో ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో టుటౌన్ పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఆందోళన విరమించాలని కోరగా అంగన్వాడీలు భీష్మించి కూర్చున్నారు. దీంతో పోలీసులు అంగన్వాడీలతోపాటు సిపిఎం పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహ, సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు డి.లక్ష్మన్, కెఎండి.గౌస్‌లను బలవంతంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌లో నాయకులు ఆందోళనను కొనసాగించారు.

అంతకుముందు నంద్యాల పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో అంగన్‌వాడీలు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ ప్రారంభించి మాట్లాడారు. సమస్యలు పరిష్కరించడం చేతకాక అంగన్వాడీలపైన ఎస్మా ప్రయోగించడం దుర్మార్గమని విమర్శించారు. అంగన్వాడీలపై ఎస్మా చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనేక ఏళ్లుగా చాలీచాలని జీతాలతో బతుకులు ఈడుస్తున్న అంగన్వాడీలపై ఉక్కు పాదం మోకాలని జగన్ **మిగతా 6వ పేజీలో...**



బనగానపల్లెలో సిఐటియు నాయకులను బలవంతంగా అరెస్టు చేస్తున్న పోలీసులు



నంద్యాలలో నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

జిల్లాకు మహర్దశ తెస్తాం

- ప్రాజెక్టులు పూర్తి చేస్తాం
- టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు
- ఆళ్లగడ్డలో 'తెలుగుదేశం పిలుస్తోంది రా.. కదిలిరా..'

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

టిడిపి మళ్ళీ అధికారంలోకి వస్తే జిల్లాకు మహర్దశ తెస్తామని టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. 'తెలుగుదేశం పిలుస్తోంది రా.. కదలిరా' కార్యక్రమంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ఆళ్లగడ్డ పట్టణంలోని బిబిఆర్ పాఠశాల ఎదురుగా ఉన్న మైదానంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ వేదవతి, గుండ్రేవుల, జొలదరాశి, ఆర్‌డిఎస్ కుడికాలువను పూర్తి చేసి రైతులకు అంకితం చేస్తామన్నారు. నంద్యాల పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్యేల పని తీరుపై చంద్రబాబు పెద్ద ఎత్తున ఆరోపణలు చేశారు. ఆళ్లగడ్డ శాసనసభ్యులు బిజేంద్రారెడ్డి బిజీ బిజీగా ఉంటారని, ఎర్రమట్టి, ఇసుక, అక్రమ బియ్యం దందా చేస్తుంటారని, నంద్యాల ఎమ్మెల్యే సండే ఎమ్మెల్యే అని, నంద్యాల అంతా ఆయనదే అన్నారు. పాణ్యం ఎమ్మెల్యే కలెక్షన్ కింగ్ అని, జగన్నాథ గట్టును దోచుకున్నారని తెలిపారు. బనగానపల్లె ఎమ్మెల్యే వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానం రాసిన రవ్వలకొండను మింగేశారని, నందికొట్కూరు ఎమ్మెల్యే అమాయకుడని, డోన్ ఎమ్మెల్యే పిట్టకథల మంత్రి అని, కమ్మగా మాటలు చెబుతూ సినిమాలో విలన్ నాగభూషణం లాగా దోచుకుంటాడని అన్నారు. "ఓర్వకల్లులో మండలంలో మల్లిఖార్జున రిజర్వాయర్, తెలుగునాడు ఫీడర్ ఛానల్ పూర్తి చేస్తాం. చెరువులకు నీళ్ల నింపే ప్రాజెక్టు పూర్తి చేస్తాం. సిద్దాపురం లిఫ్ట్ ఇరిగేషన్‌కి ఈ ప్రభుత్వం కనీసం కరెంట్ బిల్లులు కట్టడం లేదు. దీన్ని చక్కదిద్దుతాం. మిడుతూరు లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేస్తాం. నందికొట్కూరులో పరిశ్రమలలు తెస్తాం. బనగానపల్లిలో పెద్దబొబ్బర్ల ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తాం. కుందూనదిపై చెక్ డ్యాంలు నిర్మిస్తాం. నాపరాయి పరిశ్రమను ఆదుకుంటాం.



బహిరంగ సభలో మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

బనగానపల్లె-కోవెలకుంట్ల బైపాస్ రోడ్డు వేస్తాం. కర్నూలు ఇండస్ట్రియల్ హబ్‌గా ఏర్పాటు చేస్తాం. హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు చేస్తాం. హంద్రీనీవా, గాలేరు నగరి పూర్తి చేస్తాం. తుంగభద్ర, హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సి కాలువలు ఆధునీకరణ చేస్తాం." అని చంద్రబాబు నాయుడు హామీలు ఇచ్చారు. మీ భవిష్యత్తుకు తాను గ్యారెంటీ అని, సైకో పోతేనే ఇవన్నీ సాధ్యమని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. మాజీ మంత్రి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ నంద్యాలకు వచ్చిన తమ అధినేత చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేశారని, నంద్యాల జిల్లా నుంచే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పతనం ప్రారంభ మైందన్నారు. తల్లితండ్రి లేని మాకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌లు అండగా నిలిచారన్నారు. 25 సంవత్సరాల తర్వాత చంద్రబాబు ఆళ్లగడ్డలో బహిరంగ సభలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. టిడిపి యువ నాయకులు భూమ జగత్ విఖ్యాత్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి, మాజీ మంత్రి ఫరూక్, నియోజకవర్గ ఇన్చార్జీలు గౌరు చరిత, గౌరు వెంకటరెడ్డి, బిసి జనార్ధన రెడ్డి, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, డోన్ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి, నాయకులు భూమా బ్రహ్మానంద రెడ్డి, జనసేన నాయకులు మల్లయ్య, చింత సురేష్ బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బహిరంగ సభలో ఒక చేత గద, మరొక చేత్తో విక్టరీ సింబల్ చూపుతున్న చంద్రబాబు



చంద్రబాబు సభలో మెగా డిఎస్‌సి కోరుతూ ఫ్లెక్సీ చూపుతున్న నిరుద్యోగి

15వ రోజు మున్సిపల్ కార్మికుల సమ్మె

తమ సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మెలో భాగంగా మంగళవారం నంద్యాల జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. సిఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో, అసెంబ్లీలో మున్సిపల్ కార్మికులకు అనేక హామీలు ఇచ్చి అమలు చేయకుండా పంగనామాలు పెట్టాడని నంద్యాలలోమున్సిపల్ కార్మికులు పంగనామాలు పెట్టుకుని నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా నాయకులు పాల్గొన్నారు.



నంద్యాలలో పంగనామాలు పెట్టుకుని కార్మికుల నిరసన


శ్రీశైలం డ్యామ్‌ను పరిశీలించిన ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

శ్రీశైలం జలాశయాన్ని ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు వైకె.హండ, వినోద్ వర్మలు మంగళవారం పరిశీలించారు. డ్రిప్ పథకం కింద నిధులు మంజూరు నిమిత్తం జలాశయాన్ని వారు సందర్శించారు. శ్రీశైలం ఆనకట్ట నిర్వహణ గురించి క్షుణ్ణంగా ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు సిడబ్ల్యుసి అధికారులు అతుల్ యాప, అఖిలేష్ కుమార్‌లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్యాలరీలోకి వెళ్లి డి వాటరింగ్ విధానాన్ని పరిశీలించారు. 2009 వరదల్లో దెబ్బతిన్న కుడిగట్టు కొండ చరియలు, రహదారులను పునరుద్ధరించాల్సి ఉందని సిడబ్ల్యుసి, శ్రీశైలం డ్యాం అధికారులు ప్రపంచ బ్యాంకు ప్రతినిధులకు వివరించారు. ఆనకట్ట ముందు భాగంలో వున్న యాప్రాన్, ప్లంజ్ పూల్‌ను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రపంచ బ్యాంకు నిధులు 70 శాతం, రాష్ట్ర ప్రభుత్వం వాటా 30 శాతం నిధులు డ్రిప్ పథకానికి కేటాయించనున్నారు. ఇప్పటికే ప్రపంచ బ్యాంకు, రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఒప్పందం జరిగిందని, అందులో భాగంగా రూ. 149 కోట్లకు అంచనాలు పంపినట్లు ఇంజనీర్లు చెబుతున్నారు. వీరి వెంట సిఇ కబీర్ బాషా, ఎస్ఇ శ్రీరామచంద్ర మూర్తి, డ్యామ్ ఇఇ మనోహర్ రాజు, డిఇ శ్రీరాందాస్ మోహన్, ఎఇఇలు నరసింహ, సామ్యూల్ విజయ్, మల్లికార్జున, చిట్టిబాబు ఉన్నారు.



జలాశయం గురించి తెలుసుకుంటున్న ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు



పేరుసోములలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - సంజామల

గ్రామాలలో అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికలలో వైసిపిని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పేరుసోమల గ్రామంలో రూ. 65 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో 400 మందికి ఇళ్ల పట్టాలు, 190 మందికి భూమి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత అభివృద్ధి జరుగుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి అభివృద్ధి ఎక్కడ జరిగిందనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇది ప్రజలు గమనించాలన్నారు. అసూయతో అన్న మాటలు తప్ప వేరే ఏమీ లేదన్నారు. జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసి, కాటసాని రామిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఎంపిటిసి చిన్నబాబు, కెడిసిసి బ్యాంకు డైరెక్టర్ గుండం సూర్యప్రకాశ్ రెడ్డిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రామిరెడ్డి పల్లె సర్పంచ్ సుందర్ రెడ్డి, రహంతుల్లా, రమేష్ బాబు, పెద్దన్న, శ్రీను, మహిళలు పాల్గొన్నారు.

నిత్యవసరాల పంపిణీ వేగవంతం

- స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ పూర్తి చేయండి
- జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రానున్న సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యవసర వస్తువులు పెండింగ్ లేకుండా కార్డుదారులకు సరఫరా చేయాలని పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సివిల్ సప్లైస్ డిప్యూటీ తహశీల్దార్లను ఆదేశించారు. మంగళవారం జేసీ చాంబర్‌లో రీ సర్వే, స్టోన్ ప్లాంటేషన్, అసైన్డ్ భూముల విచారణ తదితర అంశాలపై మండల తహశీల్దారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న భూహక్కు-భూ రక్ష పథకం కింద రీ సర్వే చేపట్టిన గ్రామాల్లో స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. రీసర్వే ప్రక్రియకు సంబంధించి అన్ని పనులు ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం రీ సర్వే జరుగుతున్న 15 గ్రామాల్లో స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ ఈనెల 12వ తేదీ లోపు పూర్తి కావాలన్నారు. వీఆర్వో, తాసిల్దార్, ఆర్డీఓ లాగిన్‌లలో ఉన్న ఇనాం భూములు, అసైన్డ్ భూములకు సంబంధించి పెండింగ్లో ఉన్న అంశాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి పనుల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ అవుతున్న నిత్యావసర వస్తువుల విధానాన్ని డిప్యూటీ తాసిల్దార్లు తనిఖీలు నిర్వహించి సంక్రాంతి పండగలోపు అన్ని వస్తువులు కార్డుదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో డిఎస్ఒ వెంకటరాముడు, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

ఆర్‌బికెల్లో జొన్న పంట కొనుగోలు : ఎఒ

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

రబీ సీజన్‌లో వేసిన జొన్న పంటను రైతు భరోసా కేంద్రాలలో కొనుగోలు చేస్తారని మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల మండలంలోని పులిమద్ది, భీమవరం గ్రామాల్లో పులిమద్ది గ్రామ సర్పంచు రఘురామిరెడ్డి, భీమవరం గ్రామం సర్పంచు భక్త వత్సలమ్మ అధ్యక్షతన రైతు భరోసా కేంద్రాల్లో ఎఒ ఈ క్రాప్ నమోదుచ, ఈకెవైసి, జొన్న పంట కొనుగోలుపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రబీ సీజన్లో 9 వేల ఎకరాలలో పంటలు సాగు చేశారని, 5800 ఎకరాలు ఈ క్రాప్ నమోదు చేశారని, మిగిలిన రైతులు కూడా రైతు భరోసా కేంద్రాలను సంప్రదించి నమోదు చేయించుకోవాలని తెలిపారు. త్వరలో జొన్న పంటను సివిల్ సప్లయిస్ ఆధ్వర్యంలో రైతు భరోసా కేంద్రాలలో కనీస మద్దతు ధర క్వింటాకి రూ. 3180లతో కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఇఒలు మని మోహన్ రెడ్డి, మనోహర్, గ్రామ సహాయకులు సురేష్, కావ్య, రైతులు పాల్గొన్నరు.



రైతులతో మాట్లాడుతున్న ఎంఎఒ ప్రసాదరావు

నేటి నుండి మండల స్థాయి 'ఆడుదాం-ఆంధ్ర' పోటీలు

ప్రజాశక్తి - రుద్రవరం : రుద్రవరంలో నేటి నుండి 20వ తేదీ వరకు మండల స్థాయిలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఎంపీడీవో మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఆడుదాం ఆంధ్ర క్రీడలపై స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామస్థాయిలో నిర్వహించిన క్రికెట్, కబడ్డీ, కోకో, బ్యాట్మెంటన్, వాలీబాల్ క్రీడలలో మండల స్థాయికి ఎంపికైన జట్లకు రుద్రవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఏపీవో ప్రతాప్ ఈసీ సుబ్బన్న రుద్రవరం గ్రామ పంచాయతీ ఇన్చార్జి ఈవో చెన్నయ్య, కార్యదర్శులు షాహినూర్, అరవింద నాయక్ ఏపిఎం కల్పలత తదితరులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల నియోజకవర్గం సంబంధించి వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరయిన 9 లక్షల 5 వేలు చెక్‌లను ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు. ఈ మేరకు లబ్దిదారులు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే శిల్పా

జగనన్న సురక్ష పేదలకు వరం

- ఎఫ్‌డిపి నోడల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్ చంద్రారెడ్డి, జగనన్న సురక్ష ప్రోగ్రాం-2 అధికారి డాక్టర్ కామేశ్వర రావు

ప్రజాశక్తి - బనగానపల్లె

జగనన్న సురక్ష పేదలకు వరం లాంటిదని ఎఫ్‌డిపి నోడల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్ చంద్రారెడ్డి, జగనన్న సురక్ష ప్రోగ్రాం-2 అధికారి, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ కామేశ్వర రావులు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పాతపాడు గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఫేజ్-2 ఎంపీడీవో శివరామయ్య, టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివ శంకరుడుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వారు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్యేక డాక్టర్ల చేత వైద్య పరీక్షలు, ల్యాబ్ టెస్టులు, కంటి పరీక్షలు నిర్వహించారు., కళ్ళ అద్దాలను, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న జిల్లా అధికారులు

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు గ్రామాల్లోని ఉచిత వైద్యాన్ని అందించేందుకు జగనన్న ఆరోగ్య సూరక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు గర్భిణులకు, బిపి,మధుమేహం, గుండె సంబంధిత పరీక్షల కోసం 104 వాహనా సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో స్పెషలిస్ట్ డాక్టర్లు,మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ల్యాబ్ అసిస్టెంట్లు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు. **రుద్రవరం :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష అందరికీ రక్ష అని ఎంపీడీవో మధుసూదనరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని యల్లావత్తుల గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. రుద్రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శివ మోహన్ ఆధ్వర్యంలో స్పెషలిస్ట్ డాక్టర్ ప్రశాంత్ ఎండి జనరల్ మెడిసిన్, స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ ప్రియదర్శిని గ్రామ సచివాలయం పరిధిలోని గ్రామాల నుండి తరలివచ్చిన సుమారు 422 మందికి వివిధ రకాల వ్యాధులకు సంబంధించి, కంటి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డి శ్రీనివాస శర్మ, పంచాయతీ కార్యదర్శి పాములేటి, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరణ చేస్తున్న నేతలు

ఎపి రజక వృత్తిదారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడులోని మల్లికార్జున ఆశ్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు వి.రామకృష్ణుడు ఆధ్వర్యంలో రజక వృత్తిదారుల సంఘం క్యాలెండర్ ను ప్రజాసంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపి రజక వృత్తిదారుల సంఘం నాయకులు వి.రామకృష్ణుడు, శీలం, శ్రీనివాసులు, మాట్లాడుతూ దొరలపై భూస్వాములపై సాయుధ పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ మనకందరికీ ఆదర్శమని అన్నారు. రజక వృత్తిదారులందరూ సంఘటితమై ఆమె బాటలో సమస్యలపై, అన్యాయాలపై, దౌర్జన్యాలపై గళం విప్పి న్యాయపోరాటం చేయడానికి ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి సోమన్న, టి.వెంకటేశ్వర్లు, భాస్కర్, జిల్లా పరిషత్ హై స్కూల్ చైర్మన్ సయ్యద్.జలాల్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అబ్రహాం, మాబు, అచ్చమ్మ ,చౌడమ్మ పాల్గొన్నారు.

కరాటేతోనే ఆత్మ విశ్వాసం

- బాల అకాడమీ రవీంద్ర హైస్కూల్ కరస్పాండెంట్ రవీంద్రనాథ్

ప్రజాశక్తి - నంద్యాల

కరాటే క్రీడా సాధనతో ఆత్మ విశ్వాసం పెంపొందుతుందని బాల అకాడమీ రవీంద్ర హైస్కూల్ కరస్పాండెంట్ రవీంద్రనాథ్ తెలిపారు. బాల అకాడమీ రవీంద్ర హైస్కూల్లో కరాటే క్రీడాకారులకు మంగళవారం బెల్ట్ ఎగ్జామ్ గ్రేడింగ్ నిర్వహించారు. 50 మంది విద్యార్థులు వివిధ బెల్ట్ విభాగాల్లో పాల్గొన్ని ఆరెంజ్, ఎల్లో బెల్ట్ సాధించారు. విద్యార్థులకు బెల్ట్స్, ప్రశంసా పత్రాలను ప్రిన్సిపల్ మాధవీలత అందజేశారు. విద్యార్థులకు ఎగ్జామినర్గా ఏబి కరాటే అకాడమీ ఎపి ప్రెసిడెంట్ ఫయాజ్ మాస్టర్ వ్యవహరించారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్లు మహేష్, చంద్ర, రామకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బెల్ట్లు అందచేస్తున్న దృశ్యం

ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి : జడ్పిటిసి

ప్రజాశక్తి - విలేకరులు

కొత్తపల్లి : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఒక్కరూ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి సోమల సుధాకర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గోకవరం పీహెచ్సీ పరిధిలోని ఎదురుపాడు గ్రామంలో ప్రాథమికోన్నత పాఠ శాలలో రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును డాక్టర్ విజయేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ గ్రామాలలో ప్రజల ఆరోగ్య భద్రత కల్పించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహిస్తున్నారన్నారు. గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు ద్వారా 970 మంది ఆయా వ్యాధులకు వైద్యం అందించి, ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు జాకీర్, జలీల్, కొత్తపల్లి మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకుడు నారాయణరెడ్డిలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు. **చాగలమర్రి :** మండలంలోని మద్దూరు గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ ఇమాన్ ప్రత్యేక వైద్యులను జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మద్దూరు సచివా లయ పరిధిలోని బ్రాహ్మణ పల్లె, మద్దూరు గ్రామాల ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో అనేక రకాల వ్యాధులకు ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్



కొత్తపల్లి : ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి పరిశీలిస్తున్న జడ్పిటిసి

దినేష్, డాక్టర్ అనూష, డాక్టర్ షేక్ ఇమ్రాన్లు వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. పరిస్థితి విషమంగా ఉన్న కొంతమంది రోగులను మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఆళ్లగడ్డ నంద్యాల ఆసుపత్రులకు రిఫర్ చేశారు. ప్రభుత్వం సరఫరా చేసే కంటి అద్దాలను ఉచితంగా రోగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు దస్తగిరి, వైద్య సిబ్బంది వెంకటేశ్వర్లు రామలింగారెడ్డి, వెంకటమ్మ, వెంకటలక్ష్మి, ఫార్మాసిస్ట్ రాజేష్,ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసులు నాయక్, తేజస్విని, భాగ్యలక్ష్మి బాయి, కార్యదర్శి మనోజ్ కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. సర్పంచు ఎంపీటీసీలను పిలవకపోవడం కొసమెరుపు. **పాములపాడు :** గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తుందని ఎంపీడీవో



పాములపాడు : మాట్లాడుతున్న ఎంపిడిఒ గోపికృష్ణ

గోపీకృష్ణ, ఎంపీపీ సరోజినీ సర్వీనయ్య తెలిపారు. మద్దూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ గులాబీష, హెల్త్ ఎడిటర్ మల్లికార్జున, డాక్టర్లు హాజరై వచ్చిన పేషెంట్లకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు. **మిడుతూరు:** మండలంలోని చెరుకుచర్ల గ్రామంలో ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించారు. తలముడిపి పిహెచ్సి డాక్టర్ మధులత, డాక్టర్లు, సూపర్వైజర్లు, సిహెచ్ఓ, వైద్య సిబ్బంది పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోగరాజు మరియమ్మ, ఉప సర్పంచ్ నారాయణ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

జైలుభరో ఉధృతం

5వ పేజీ తరువాయి.. ప్రభుత్వం చూడడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. అంగన్వాడీలపై తీవ్ర చర్యలు ఉంటే ప్రభుత్వం పతనం కాక తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి సమస్యలను పరిష్కరించాలన్నారు. 24 గంటల దీక్షలలో బనగానపల్లె, కోవెలకుంట్ల, కొలిమిగుండ్ల మండలాల నుండి వచ్చిన అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు కూర్చున్నారు. కార్యక్రమంలో ఎపి అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి నాగరాణి, ప్రాజెక్టు కార్యదర్శి సునీత, సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.యేసురత్నం, ఏ.నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటలింగం, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. **బనగానపల్లె :** అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడంతో సిఐటియు నాయకులు, అంగన్వాడి వర్కర్లు జైలు భరో కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నుండి పెట్రోల్ బంకు కూడలి వరకు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు ర్యాలీగా వచ్చి రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ధర్నాతో ట్రాఫిక్ స్తంభించిపోయింది దీంతో పోలీసులు సిఐటియు నాయకులను, అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లను బలవంతంగా పోలీస్ స్టేషన్కు తరలించారు. పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి అంగన్వాడీ వర్కర్లు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎల్లయ్య, జిల్లా నాయకులు సుధాకర్లు మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి జెవి.సుబ్బయ్య, నాయకులు



ఆత్మకూరు పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీలు

భాష, దస్తగిరి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి రోజా రమణి, రమాదేవి ,వరలక్ష్మి, మల్లేశ్వరి, శశికళ ,మహేశ్వరి, రమణమ్మ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలు, మున్సిపల్ కార్మికుల సమ్మెలు అణిచి వేయాలని చూస్తే పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని ప్రజా సంఘాల సమన్వయ కమిటీ నాయకులు రజాక్, రామ్ నాయక్, రణధీర్, నరసింహ నాయక్, స్వాములు, మా బాష, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు హరిత, సుధారాణి, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు నాగన్న, గొడుగు రాజు, జోసెఫ్, ప్రసాద్లు హెచ్చరించారు. పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని 29వ రోజు నిరవధిక సమ్మె చేపట్టారు. మున్సిపల్ కార్యాలయం దగ్గర మున్సిపల్ కార్మికులు 12వ రోజు నిరవధిక సమ్మె చేపట్టారు. అనంతరం ప్రజా సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీల, మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పట్టణంలో తహసిల్దార్ కార్యాలయం నుంచి కొత్త బస్టాండు, గౌడ్ సెంటర్, నంద్యాల టర్నింగ్, రాజా వీధి, తిక్కయ్య స్వామి దర్గా, పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సభలో నాయకులు మాట్లాడారు. జీవో నెంబర్-2ను ప్రభుత్వం ఉపసంహరించు కోవాలన్నారు. నిరవధిక సమ్మెను అణిచివేయాలని ప్రభుత్వం ఎన్ని జీవోలు తీసుకుని వచ్చిన సమ్మె మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు ప్రమీలమ్మ, వెంకటలక్ష్మి, లక్ష్మి, ప్రియాంక, రవణమ్మ, అరుణ, ప్రజా సంఘాల సమన్వయ కమిటీ నాయకులు ఇస్మాయిల్, దినేష్, ప్రేమ్, శ్రీను నాయక్, రోషన్, నూర్, కలిముల్లా, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్, మాల మహానాడు మద్దతు : నెల రోజుల నుంచి అంగన్వా డీలు, 12 రోజుల నుంచి మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని మాల మహానాడు నాయకులు మల్లయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు నాగశేషులు, దర్గయ్య, బుజ్జి, రామారావు తదితరులు మద్దతు తెలిపారు.

నందికొట్కూరు టౌన్ : ఎస్మా చట్టాన్ని నిరసిస్తూ అంగన్వాడీలు పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం నుంచి ర్యాలీగా పొట్టి శ్రీరాములు విగ్రహం మీదుగా పటేల్ సెంటర్ కు చేరుకొని రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి, సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు గోపాలకృష్ణ, ఆంజనేయులు, నాగన్న, వ్యకాసం జిల్లా నాయకులు పకీర్, సాహెబ్ ఎం కర్ణ, వేణుగోపాల్ మాట్లాడారు. అనంతరం ఎస్సై హుస్సేన్ బాషను కలిసి పోలీస్ స్టేషన్కు వెళ్లారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శివలక్ష్మి, డి మదర్ బి, పద్మావతి, ప్రసన్న లక్ష్మి కుమారి, డి సుబ్బమ్మ, వెంకట రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న వైసీపీ నాయకులు

అట్టహాసంగా కార్తీక్ ప్రీమియర్ క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలో శిల్పా కార్తీక్ ప్రీమియర్ క్రికెట్ పోటీలు మంగళవారం అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా శిల్పా కార్తీక్ రెడ్డి నాయకత్వం పట్టణంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహిం చారు. ర్యాలీలో పలువురు వైసిపి నాయకులు ప్రజాప్రతినిధులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని పట్టణ వీధులలో తిరిగారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పలువురు క్రీడాకారులకు క్రికెట్ కిట్లను శిల్పా కార్తీక్ రెడ్డి, శిల్పా భువనేశ్వర్ రెడ్డిలు అందించారు. అనంతరం క్రికెట్ పోటీలను వారు ప్రారంభిస్తూ మాట్లాడారు. క్రీడలు స్నేహభావాన్ని పెంచుతాయని గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు సయ్యద్మీర్ మండల అధ్యక్షులు రాజమోహన్ రెడ్డి, కౌన్సిలర్ విజయ్ చౌదరి, మారుబోతుల విజయ్, సుల్తాన్, పువ్వాడ భాస్కర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బాలస్వామి, తదితరులుపాల్గొన్నారు.

మున్సిపల్ కాంప్లెక్స్ త్వరగా అందుబాటులోకి తేవాలి : చైర్మన్

ప్రజాశక్తి-డోన్

డోన్ పట్టణంలో మున్సిపల్ కాంప్లెక్స్ భవన నిర్మాణమును త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం డోన్ పట్టణంలోని మున్సి పల్ కార్యాలయం నందు మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అధ్యక్షతన మున్సి పల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సి పల్ చైర్మన్ సప్తశైల రాజేష్ మాట్లాడుతూ పాతబస్టాండ్లో నూతనంగా నిర్మిస్తున్నటువంటి మున్సిపల్ కాంప్లెక్స్ భవన నిర్మాణ మును త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిఈ రసూల్కి ఆదేశించారు. పాత వెజిటేబుల్ మార్కెట్లో షాపులు ఉన్నటువంటి వారి జాబితాను తనకు అందిం చాలని మున్సిపల్ కమిషనర్ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి,మున్సిపల్ మేనేజర్ ఆరిఫ్,ఏఈ సురేష్,ఏఈ హితేష్,ఆర్వో మధుసుధన్ తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

నేటి నుంచి మండల స్థాయి ఆడుదాం-ఆంధ్ర పోటీలు

ప్రజాశక్తి - పగిడ్యాల

మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు బుధవారం నుండి నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో వెంకటరమణ, మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డారు. 2023 డిసెంబర్ 26వ తేదీ నుంచి 2024 జనవరి 9వ తేదీ వరకు సచివాలయ పరిధిలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింద న్నారు. సచివాలయ పరిధిలో ఆయా క్రీడలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకా రులను ఎంపిక చేసి మండల స్థాయిలో వారికి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు తాలూకా స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆయా సచివాలయ పరిధిలో ప్రతిభ పరిచిన క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, క్రీడా శ్రీ తోకల పీతాంబ రెడ్డి, ఆయా సచివాలయాల కార్యదర్శులు సర్పంచులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

బర్డ్స్ స్కూల్లో సెమీ సంక్రాంతి వేడుకలు

ప్రజాశక్తి - చాగలమర్రి

మండల పరిధిలోని ముత్యాలపాడు సమీపంలో ఉన్న బర్డ్స్ హై స్కూల్, ఒకేషనల్ కాలేజ్లో ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు బర్డ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పాల్ రాజారావు, హెచ్ఎం సింధూరల ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాలలో ఘనంగా జరుపుకునే సంక్రాంతి పర్వదిన వేడుకల్లో భాగంగా, గంగిరెద్దు, భోగి మంటలు, కోలాటాలు, గొబ్బెమ్మలతో కూడిన ఆటపాటలను విద్యార్థులు నిర్వ హించారు. విద్యార్థులతోపాటు బర్డ్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు వారితో సంక్రాంతి ఆటలను వేయడం పలువురిని ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో బర్డ్స్ హైస్కూల్, కళాశాల విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.



బస్సు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పాల్ రాజారావు, కరస్పాండెంట్ సింధూరల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

సంక్రాంతికి ప్రత్యేక బస్సులు

- ఆర్టిసి డోన్ డిపో మేనేజర్ ఎం.శశిభూషణ్

ప్రజాశక్తి-డోన్

హైదరాబాదు నుంచి డోన్కు సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ డోన్ డిపో మేనేజర్ ఎం.శశిభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11 తేదీ నుండి 13 వరకు ఒక సూపర్ లగ్జరీ బస్సు రాత్రి 09.45 గంటలకు మియాపూర్ క్రాస్ రోడ్స్ నుండి డోన్కు కలదని, ఒక ఎక్స్ ప్రెస్ బస్సు రాత్రి 09.00 గంటలకు మియాపూర్ క్రాస్ రోడ్స్ నుండి డోన్కు కలదన్నారు. అలాగే 2 ఎక్స్ప్రెస్ సర్వీసులు 11 తేదిన ఓల్డ్ సిబిఎస్ నుండి రాత్రి 10:45కు, 11:35కు డోన్కు కలవని 12వ తేదీ, 13వ తేదీ 4 ఎక్స్ ప్రెస్ సర్వీసులు మియాపూర్ క్రాస్ రోడ్స్ నుండి, ఓల్డ్ సిబిఎస్ నుండి డోన్కు నడుస్తాయని తెలిపారు. ఈ బస్లలో సాదారణ ఛార్జ్ వసూలు ఉంటాయని, రిజర్వేషన్ సౌకర్యం కలదని, ముందుగానే రాను పోను రిజర్వేషన్ చేసుకున్న వారికి చార్జీలో పది శాతం రాయితీ ఉంటుందన్నారు.

లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో ఆపరేషన్ స్వేచ్ఛ

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో ఆపరేషన్ స్వేచ్ఛ ఫేస్ -1 సంబంధించిన సమావేశం మంగళవారం సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రియదర్శిని నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బాల కార్మికు లను దుకాణాలలో హోటల్స్ కిరణా షాపులలో గుర్తించి వారికి విముక్తిని కల్పించడం మనందరి బాధ్యత అన్నారు. బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలనే ప్రధాన సంకల్పంతో ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. అనంతరం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. స్పెషల్ డ్రైవ్లో భాగంగా పోలీస్ అధికారి హుస్సేన్ బాష, ఎంఈఓ శ్రీనివాసులు, లేబర్ అధికారి వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ సిబ్బంది అడ్వకేట్ వెంకటేశ్వర్లు, పారా లీగల్ వాలంటీర్ తదితరులు పాల్గొన్నారు.



కిరణా షాపులలో తనిఖీలు చేస్తున్న అధికారులు

57 అంశాలకు శ్రీశైలం ట్రస్ట్ బోర్డు ఆమోదం

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ సమావేశంలో 57 అంశాలకు ఆమోదం తెలిపి నట్లుగా ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చక్రపాణి రెడ్డి తెలిపారు. మంగళవారం పరిపాలన భవనంలోని సమావేశం మందిరంలో జరిగిన సమావేశంలో 59 అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. మిగిలిన రెండు అంశాలపై దేవాదాయ శాఖ కమిషనర్కు పంపించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఇందులో దేవ స్థానం క్షేత్ర పరిధిలో సుందరీ కరణం చేసేందుకు యాత్రికులకు నడక దారిన వచ్చే వారికి సులుభతరం చేసేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించే ందుకు ముఖ్యంగా మహాశివరాత్రి ఏర్పాట్లపై పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు వంటి దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించేం దుకు చర్చించి ఆమోదం ముద్ర వేసినట్లుగా వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో దేవస్థానం కార్యనిర్వహణ అధికారి పెద్దిరాజు, అసి స్టెంట్ కమిషనర్ హెచ్ జి వెంకటేష్ దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ, ఏఈఓలు, ఉభయ దేవాలయాల ప్రధాన అర్చకులు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు పాల్గొన్నారు.



శ్రీశైలం యాత్ర కన్నడ గ్రంథ ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం

శ్రీశైలం యాత్ర కన్నడ గ్రంథ ఆవిష్కరణ ప్రజాశక్తి శ్రీశైలం

శ్రీశైలం యాత్ర కన్నడ గ్రంథ ఆవిష్కరణను దేవస్థానం కార్య నిర్వహణ అధికారి పెద్దిరాజు ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చక్రపాణి రెడ్డిలు పరిపాలన భవనంలోని సమావేశం మందిరంలో ఆవిష్కరించారు. గ్రంథాన్ని ఏపీ మెడికల్ ఆరోమా టిక్ ప్లాంట్ బోర్డ్ సీఈవో కొమ్మంటి అశోక్ కుమార్ ఈ కన్నడ గ్రంథాన్ని రచించారు. నాగలుటి నుండి శ్రీశైలం నడత దారిన వచ్చే భక్తులకు తగు మార్గదర్శకంగా శ్రీశైలం యాత్ర గ్రంథాన్ని 2008వ సంవత్సరంలో తెలుగులో రచించి గ్రంథాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్రంథాన్ని రచించిన అశోక్ కుమార్ను సన్మానించి సత్కరించారు.

బహిరంగ సభకు కదిలిన తెలుగు తమ్ముళ్లు



బహిరంగ సభకు తరలి వెళ్లిన పగిడ్యాల టిడిపి నాయకులు

ప్రజాశక్తి - పగిడ్యాల

టిడిపి ఆధ్వర్యంలో ఆళ్లగడ్డలో నిర్వహిస్తున్న 'రా కదలిరా' బహిరంగ సభకు పగిడ్యాల మండలం నుంచి టిడిపి నాయకులు మంగళవారం తరలి వెళ్లారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తుండడంతో పగిడ్యాల మండలం నుంచి టిడిపి నాయకులు తరలి వెళ్లారు. టిడిపి నాయకులు పుల్యాల శ్రీనివాసరెడ్డి (వాసు రెడ్డి), పుల్యాల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పగిడ్యాల గ్రామం నుంచి, లక్ష్మాపురం గ్రామం నుంచి టిడిపి నాయకులు మద్దిలేటి గౌడ్, షమీన్, కుమ్మరి గోవిందు ఆధ్వర్యంలో రా కదలిరా బహిరంగ సభకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు. **పాములపాడు :** ఆళ్లగడ్డ జరిగే రా కదలిరా కార్యక్రమానికి పాములపాడు మండల టిడిపి నాయకులు వివిధ వాహనాలలో కదిలి వెళ్లారు. పాములపాడు తెలుగు యువత అధ్యక్షులు మధు కృష్ణ ఆధ్వర్యంలో 50 మంది దాకా వెళ్లారు. వివిధ గ్రామాల్లో సైతం అధిక సంఖ్యలో వెళ్లారు. **గడివేముల :** మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఆళ్లగడ్డలో జరిగే బహిరంగ సభకు తరలివెళ్లారు. ఈమేరకు పాణ్యం నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆదేశాలతో మండలంలోని దాదాపు 100 వాహనాలలో 1500 మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆళ్లగడ్డలో జరిగే బహిరంగ సభకు బయలుదేరి వెళ్లారు. మండలంలోని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు దేశం సత్యనారాయణరెడ్డి, వంగాలమురళీధర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సీతారాం రెడ్డి, సీనియర్ టిడిపి నాయకులు పంట రామచంద్రారెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు రఫిక్, కనిపెద్దల ఈశ్వర్ రెడ్డి, దుర్వేసి కృష్ణ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, సుదర్శన్ రెడ్డి, రాచమల్లు శ్రీనివాసులు, కంది శ్రీనివాసులు, గిరిబాబు, రమణ, రాజు, ఆచారి, హర్ష, రాజు నాయక్, ఉండుట్ల సర్పంచ్ గంగాధర్ రెడ్డి, గణేష్ రెడ్డి, శంకర్ రెడ్డి, చిందుకూరు సర్పంచ్ అనసూయమ్మ, తెలుగు రాష్ట్ర మహిళా కార్యదర్శి వద్దు లక్ష్మీదేవి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సుభద్రమ్మ, దేశం నారాయణరెడ్డి, సుదర్శన్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, కత్తి శివారెడ్డి, కాలిక్ భాషా, ఫారుక్, దిలీప్ రెడ్డిల నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు.



పాములపాడు : బహిరంగ సభకు తరలి వెళ్తున్న టిడిపి నేతలు



గడివేముల : బహిరంగ సభకు తరలి వెళ్తున్న టిడిపి నాయకులు, నేతలు

బనగానపల్లె నియోజకవర్గానికి చంద్రబాబు వరాల జల్లు

ప్రజాశక్తి - బనగానపల్లె

టిడిపి అధికారంలోకి వస్తే బనగానపల్లె నియోజకవర్గంలోనే జోలదరాశి ప్రాజెక్టును పూర్తి చేస్తామని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. మంగళవారం ఆళ్లగడ్డలో జరిగిన రా కదలిరా సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బనగానపల్లె నియోజకవర్గంకి వరాల జల్లులు కురిపించారు. బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి బనగానపల్లె నియోజకవర్గ అభివృద్ధి కోరిక మేరకు ఆళ్లగడ్డలో జరిగిన రా..! కదిలిరా.. ఎన్నికల శంఖారావం బహిరంగ సభలో చంద్రబాబునాయుడు వరాల జల్లు కురిపించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే కుందు నదిపై చెక్ డ్యాములు నిర్మిస్తామని, పెద్ద కొప్పెర్ల ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. జోలదరాశి ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు అంకితం చేస్తామని తెలిపారు. నా పరాతి పరిశ్రమకు ఎనిమిది రూపాయల నుండి ఐదు రూపాయలకు తగ్గిస్తామని, డీఎంఎఫ్ కాంపొజిషన్ 30 శాతం నుండి 10 శాతానికి తగ్గిస్తామని తెలిపారు. నాపరాతి పరిశ్రమకు రాయల్టీ, సెస్సులను పాత విధానాన్ని కొనసాగిస్తామని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. కోవెలకుంట్ల గౌడ్ బనగానపల్లె బైపాస్ రోడ్డును మంజూరు చేస్తామని తెలిపారు.



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో మాట్లాడుతున్న బీసీ జనార్దన్ రెడ్డి

ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి : ఆర్డిఒ

ప్రజాశక్తి - కొత్తపల్లి

ఎన్నికలు ఎప్పుడు వచ్చిన అధికారులు సిద్ధంగా ఉండాలని ఆత్మకూరు ఆర్డీఓ దాసు అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ మండలంలోని అన్ని శాఖల అధికారులు ఎన్నికలు ఎప్పుడు వచ్చిన విధులు నిర్వర్తించేందకు సిద్ధంగా ఉండాలని సూచించారు. మండలం లో 37 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. అందులో కొన్ని పాఠశాలలో నాడు-నేడు పనులు జరుగుతున్నాయని వాటిని త్వరగా పూర్తి చేయించేలా ఆ శాఖ అధికారులతో చర్చించాలని తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్కు సూచిం చారు. ఈనెల 22వ తేదిన మండల కొత్త ఓటరు జాబితా వస్తుందని దానిని పరిశీలించి తప్పులు ఏమైన ఉంటే సవరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమావేశంలో డీప్యూటీ తహసీల్దార్ పెద్దన్న, వీఆర్వోలు పాల్గొన్నారు.

నారా భువనేశ్వరిని కలిసిన ఐ టిడిపి జిల్లా అధ్యక్షులు గట్టు తిలక్

ప్రజాశక్తి - నందికొట్కూరు

'నిజం గెలవాలి' కర్నూల్ పర్యటన కార్యక్రమంలో భాగంగా కర్నూల్లోని ఓర్వకల్ విమానాశ్రయంలో దిగిన నారా భువనేశ్వరిని ఐ టిడిపి కర్నూల్ జిల్లా అధ్యక్షులు గట్టు తిలక్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టుతో దిగ్భ్రాంతి చెంది మృతి చెందిన కుటుంబాలను కలిసి అండగా నిలవడం గొప్ప విషయమని, ఇలాంటి కార్యక్ర మంలో తాను పాల్గొనడం గర్వకారణమని అన్నారు.



ఘనంగా జవ్వాజి సుంకన్న గౌడ్ జయంతి

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు మున్సిపాలిటీ స్థలదాత కీర్తి శేషులు జవ్వాజి సుంకన్న గౌడ్ 136వ జయంతి వేడుకలు పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మొదట మున్సిపాలిటీ ఆవరణలోని జువ్వాజి సుంకన్న గౌడ్ విగ్రహానికి మున్సిపల్ కమిషనర్ కిషోర్ పూలమాలలు వేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీకాంత్ గౌడ్ జవ్వాజి సుంకన్న గౌడ్ పేరుమీద సేవలు ఇప్పటికీ కొనసాగిస్తున్నారని కొనియాడారు. కరోనా విపత్తులో సేవాసమితి కమిటీ సభ్యులు వీర కుమార్ గౌడ్, దేశెట్టి శ్రీనివాసులు, బజాజ్, రంగస్వామి, జయన్న చేసిన సేవలు వెలకట్టలేనిటివని అన్నారు. వారిని శాలువాతో సత్క రించి మెమొంటో అందజేశారు. కరోనా విపత్తు సమయంలో 63 రోజులు భోజన వసతి కొరకు సేవలందించిన సభ్యులందరికీ జవ్వాజి సుంకన్న గౌడ్ సేవా సమితి తరపున తహశీల్దార్ రాజశేఖర్ బాబు, జవ్వాజి సుంకన్న గౌడ్ సేవాసమితి గౌరవ అధ్యక్షులు డాక్టర్ జె శ్రీనివాస్ రెడ్డి , సాయిరాం సుధాకర్ రెడ్డి లాయర్ సత్యం వీరికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో సుంకన్న గౌడ్ సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



జ్ఞాపికలతో సత్కరిస్తున్న దృశ్యం